ప్రజాశక్తి

మంగళవారం 8 అక్టోబర్ 2024 12 పేజీలు



తిరుపతి

చిత్తూరు

సదస్సులో ప్రసంగిస్తున్న వి.నాగరాజు

మారణహోమం వద్దు..ప్రపంచశాంతి ముద్దు..!

యుద్ధోన్మాదాన్ని ప్రశ్నిద్దాం

పాలస్తీనా సంఘీభావ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'మారణ హోమానికి కారణమయ్యే యుద్ధాలు వద్దని.. ప్రపంచశాంతి కోరదాం' అంటూ వామపక్షశ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు ఉద్ఘాటించారు. ఇద్దరు వ్యక్తులు కొట్టుకుంటుంటేనే వద్దని వారించే మానవత్వం గల మనుష్యులం, రెండు దేశాల్లో యుద్ధం వల్ల వేలాదిమంది మరణిస్తుంటే ప్రశ్నించి మారణహోమాన్ని ఆపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో గాజాపై ఇజ్రాయిల్ ఆటవిక దాడులను, యుద్ధాన్ని ఆపాలంటూ సంఘీభావ సదస్సు సోమవారం జరిగింది. వామపక్ష, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. అభిప్రాయాలు వారి మాటల్లోనే...

42వేల మందిని చంపడం బాధాకరం : వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

యుద్ధం పేరుతో 42వేల మందిని అమెరికా తమ స్వార్ధ ప్రయోజనాల కోసం చంపడం బాధాకరం. అందులో 16వేల మంది చిన్నారులు, 6 వేల మంది మహిళలు ఉన్నారు. ఆస్పత్రుల్లో, స్కూళ్లల్లో, రహస్య ప్రదేశాల్లో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని

2లో

డిఆర్‌డిఎ పీడీ శోభన్ బాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా టీ.ఎన్. శోభన్ బాబు డిఆర్డిఏ కార్యాలయంలో సోమవారం బాధ్యతలను స్వీకరించారు. చిత్తూరు జిల్లా నగిరి క్లస్టర్ డ్యామా ఏపీడిగా విధులు నిర్వర్తించిన శోభన్ బాబు సాధారణ బదిలీలలో భాగంగా డిఆర్డిఏ పిడిగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సంఘాల అభ్యున్నతికి, పేదరిక నిర్మూలనకు కృ షి చేస్తానన్నారు.

చిత్తూరులో నిరసన

7లో

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

తరువాయి భాగం

యుద్ధోన్మాదాన్ని ప్రశ్నిద్దాం

దాడులు చేసి హతమార్చడం దారుణం. వేల కోట్ల రూపాయలు ఇజ్రాయిలకు ఇచ్చి, ఆయుధ సరఫరా చేసి, ఇంతటి మారణహోమానికి కారణమైన అమెరికా తీరును ప్రతి ఒక్కరూ ఖండించాలి. యుద్ధాన్ని నిలవరించేందుకు కృషి చేద్దాం.

ప్రపంచాన్ని కలవరపెడుతోంది : టి.సుబ్రమణ్యం, సిపిఎం

గాజాపై జరుగుతున్న మారణహోమ యుద్ధం ప్రపంచాన్ని కలవరపెడుతోంది. ప్రపంచ శాంతిని నెలకొల్పాల్సిన దేశాలు కూడా యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నాయి. సుమారు ఏడాదిగా గాజాపై జరుగుతున్న యుద్ధంలో 42వేల మంది మృత్యువాత పడ్డారు. ఇలాంటి దారుణాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి.

ఇజ్రాయిల్‌కు మద్దతుగా మోడీ వ్యాఖ్యలు : సత్తార్, సిపిఐఎంఎల్

పాలస్తీనా ఓ చిన్న దేశం. దీనిపై అమెరికా కక్షకట్టింది. ఇజ్రాయిల్ అనేది రెండో ప్రపంచ యుద్ధం తర్వాత పుట్టుకొచ్చింది. అమెరికా వంటి దేశాల ఒత్తిడితో పాలస్తీనాలోని కొంత భాగంలో ఇజ్రాయిల్ దేశాన్ని ఏర్పాటు చేశారు. కృతజ్ఞత భావంతో ఉండాల్సిన వారు పెత్తందారి దేశాల ప్రోద్బలంతో దాడులు చేయడం శోచనీయం. అమెరికా తన సామ్రాజ్యవాదాన్ని విస్తరింప చేసేందుకు ఇలాంటి దాడులను ప్రేరేపిస్తోంది.

ఎర్రజెండా శాంతిని కోరుకుంటోంది : చిన్నం పెంచులయ్య, సిపిఐ

ఇద్దరు మనుష్యులు కొట్లాడుకుంటుంటేనే వద్దని చెప్పడం మన లక్షణం. రెండు దేశాలు కొట్టుకుంటుంటే ఆయుధాలను సరఫరా చేసి మనుష్యులను చంపండని చెప్పే రాక్షస స్వభావం అమెరికాది. శాంతిని కోరుకునే ఐక్యరాజ్య సమితిలో ఇజ్రాయిల్ లేకపోవడం శోచనీయం. సొరంగ మార్గాల్లో దాక్కున్న వారినీ వెతికి మరి చంపడం బాధాకరం. ఏడాది పాటు సాగిన యుద్ధంలో పాలస్తీనా ప్రజలను 60శాతం మందిని చంపేశారు.

మార్కెట్ లాభాల కోసమే యుద్ధాలు : హరీష్, ఎస్‌యుసిఐ

సమాజంలో మనుషులు కార్మికులు, పాలకవర్గాలుగా విడిపోయారు. ఈ యుద్ధాలు ఎవరికోసమో తెలుసుకోవాలి. వ్యవస్థ సంక్షోభంలో ఉంది. ప్రజలకు కొనుగోలు శక్తి లేదు. మార్కెట్లో కృత్రిమ డిమాండును సృష్టించేందుకే ఇలాంటి యుద్ధాలను ప్రేరేపిస్తున్నారు. ఇజ్రాయిల్‌ను స్థావరంగా చేసుకుని అమెరికానే యుద్ధం చేస్తోంది. చుట్టుపక్క చిన్న దేశాలను ఆక్రమించే కుట్ర చేస్తోంది.

శాంతి మార్గాన్ని కోరుకుందాం : యార్లపల్లి గోపి, కాంగ్రెస్

పాపంలే అని ఇజ్రాయిల్‌కు సొంతంగా భూమిని ఇచ్చినందుకు పాలస్తీన్లకు ఉండేందుకు నేడు భూమి లేకుండా పోయింది. అన్యాయంగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతు పలకడం శోచనీయం. భారతదేశం శాంతికి మార్గదర్శం, యుద్ధాలకు వ్యతిరేకం.

అమెరికా ఆధిపత్యం కోసమే యుద్ధం : సయ్యద్ షఫీ మహ్మద్ ఖాదరీ, వైసిపి సీనియర్ నాయకులు

అమెరికా అరబ్‌దేశాలపై పంజా విసురుతోంది. అక్కడ దొరికే క్రూడాయిల్‌ను అమెరికా తరలించుకుపోతుంది. దీన్ని ప్రశ్నించే వారిని అడ్డు తొలగిస్తోంది. గతంలో ప్రపంచ పటంలో లేని ఇజ్రాయిల్‌కు అమెరికా వత్తాసు పలకడం దారుణం. రష్యా-ఉక్రేయిన్ల యుద్ధంపై స్పందించని మోడి, ఇజ్రాయిల్-పాలస్తీన యుద్ధంపై అమెరికా పక్షాన స్పందించడం దారుణం. ఆధిపత్యం కోసమే యుద్ధం. దీన్ని ఆపుదాం.

ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలక్ష్మి, లక్ష్మయ్య యాదవ్, హాజాన, విశ్వనాథ్, శివారెడ్డి పాల్గొన్నారు.

రేణిగుంట పాలస్తీనాపై యూద్ దురహంకార ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధోన్మాదాన్ని వెంటనే ఆపాలని, శాంతిని నెలకొల్పాలని ఐదు వామపక్ష పార్టీలు జాతీయస్థాయిలో ఇచ్చిన పిలుపులో భాగంగా రేణిగుంట పంచాయతీ కార్యాలయం వద్ద రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్ అధ్యక్షత వహించారు. సిపిఐ నాయకులు తులసిరాజన్, కాంగ్రెస్ నాయకులు రావణ, ఆవాజ్ సంఘం దిలీప్‌బాషా, జమాతి ఇస్లాం సంస్థ అమీర్‌బాషా, జెవివి నాయకులు ఇమామ్, గిరిజన సంఘం మునస్వామి రాముడు, ఐద్వా నాయకురాలు ఈశ్వరమ్మ, డివైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. పాలస్తీనా ప్రజలకు సంఘీభావం ప్రకటించారు. భారతదేశం నుంచి ఇజ్రాయిల్‌కు ఆయుధాలను, సైనిక తోడ్పాటును నిలిపేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ ఒ.వెంకటరమణ మాట్లాడుతూ అమెరికా అండ చూసుకుని ఇష్టానుసారంగా ఇజ్రాయిల్ చెలరేగుతోందన్నారు. గాజా వెస్ట్ బ్యాంకులపై క్రూరమైన దాడులు చేస్తూ అమాయక పౌరులను పెద్ద ఎత్తున ఊచకోత కోస్తున్న యుద్ధోన్మాది నేతన్యాహు ఇప్పుడు లెబనాన్ పై తెగబడ్డాడన్నారు. ఇరాన్‌కు మిత్రులుగా ఉన్న హిజ్బుల్లాలు హౌతీలపైన ఏకపక్షంగా దాడి చేయడం ద్వారా ఈ దేశాల్ని యుద్ధంలోకి లాగాలని, తద్వారా ఈ యుద్ధాన్ని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని అమెరికా దుష్ట పన్నాగం అని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 200 అర్జీలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలు ఇచ్చే అర్జీలకు అర్థవంతమైన పరిష్కారం చూపాలని జిల్లా అధికారులకు కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 200 అర్జీలు వచ్చాయి. అత్యధికంగా రెవెన్యూ శాఖకు 136 అర్జీలు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్‌ఓ పెంచల్ కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు నరసింహులు, దేవేంద్ర రెడ్డి, రామ్మోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఒరవ కాలువను పూడ్చేస్తున్నారు : వి.కామాక్షమ్మ, వెంకటగిరి

1978లో ప్రభుత్వం వారు మొగళ్ళగుంట గ్రామపంచాయతీ వెంకటగిరి మండలంలో సర్వేనెంబర్ 170/3/4 లో 5 ఎకరాల నాలుగు సెంట్లు భూమిని కేటాయించారు. అప్పటినుంచి మా స్వాధీన అనుభవం లోనే ఉంది. 2016లో ఈ భూమికి సంబంధించి పట్టా పాస్ పుస్తకం కూడా ప్రభుత్వం జారీ చేసింది. అయితే మా భూమిలో పారే 11 కిలోమీటర్ల ఒరవ కాలువను ఉద్దేశపూర్వకంగా నల్ల మేకల అశోక్ అనే వ్యక్తి ప్రస్తుతం ఐదు సెంట్ల భూభాగాన్ని పూడ్చేశారు. ఒరవ కాలువ నీరు పారకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి. సర్వే అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయింది. ఈ సమస్యపై ఉమ్మడి నెల్లూరు జిల్లా, గూడూరు ప్రస్తుతం తిరుపతి జిల్లా కలెక్టరేట్ కి మూడుసార్లు వినతులు ఇవ్వడానికి వచ్చాను. ఇప్పటికీ అధికారులు పరిష్కారం చూపలేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి సమస్యను పరిష్కరించాలి.

ఇందిరమ్మ గృహ స్థలాన్ని కబ్జా చేసేశారు : జి.మునిలత, తిరుపతి

2006వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ గ హాల కల్పనలో భాగంగా రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించారు. 2009లో మాకు కేటాయించిన స్థలం పక్కనే స్థలం పొందిన డి. నాగముణెమ్మ మా ప్లాటును కబ్జా చేసింది. అప్పటినుండి ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకునే వారు లేరు. నేడు ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన అధికారులు ఇద్దరి స్థల కేటాయింపు పత్రాలను పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పారు.

తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు ఆపాలి : తిరుకాల ఆనందగౌడ్, శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలో రిజిస్టర్డ్ కాబడ్డ గౌడ సంఘం కులానికి చెందిన వారు జారీ చేసే సిఫార్సు కుల ధ్రువీకరణ పత్రాలు కాకుండా కొందరు అగ్రకులాల వారికి లోబడిపోయి అర్హత లేని వారికి గౌడ కులంకు సంబంధించిన సిఫార్సు లేఖలను స్థానిక తహసీల్దార్ కు ఇస్తున్నారు. దీనివలన అర్హులైన గౌడ కులానికి చెందినవారు ప్రభుత్వం ద్వారా పొందే రిజర్వేషన్లను పొందలేకున్నారు. గౌడల ప్రయోజనాలను దెబ్బతీసే ఈ ప్రక్రియకు బ్రేక్ వేయాలి.

ఎస్వీ జూ పార్కులో ముగిసిన వన్యప్రాణి వారోత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అలిపిరి సమీపంలోని శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శనశాల (ఎస్వీ జూ పార్క్) లో వన్యప్రాణి వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వారం రోజులుగా నిర్వహించిన వన్యప్రాణి వారోత్సవాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, ఎలక్యూషన్ పోటీలను అధికారులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎఫ్ఎస్ అధికారిని యశోద భాయ్, ఏపీటిపి రీజనల్ డైరెక్టర్, ఏపీటీడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రమణ ప్రసాద్ రావూరి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. యశోద భాయ్ మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులు సంరక్షణ ఎలా చేయాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. ప్రకృతి మానవులు ఎలా అనుసంధానమై జీవించాలి అన్న అంశాలను రమణ ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో జూ పార్కు ఏసిఎఫ్ నాగభూషణం, జూ పార్కు అసిస్టెంట్ క్యూ రేటర్ జగదీష్ చంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

చిరుద్యోగులపై కూటమి 'ప్రతాపమేల' : సిఐటియు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రజల్ని వంచించే.. చిరుద్యోగులను వేధించే ప్రభుత్వం మంచి ప్రభుత్వమెలా అవుతుందని సిఐటియా ప్రశ్నించింది. ఇది ముమ్మాటికీ మాయదారి ప్రభుత్వమని స్పష్టం చేసింది. తీరు మారకుంటే వైసిపికి పట్టిన గతే మీకూ పడుతుందని హెచ్చరించింది. చిరుద్యోగులపై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా తొట్టంబేడు వెలుగు కార్యాలయం వద్ద రాజకీయ వేధింపులు ఎదుర్కొంటున్న బాధిత సంఘమిత్రలు, వారికి మద్దతుగా వచ్చిన గ్రామస్తులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియా జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య సంయుక్తంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను, సూపర్ సిక్స్ పథకాలను విస్మరించిందన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో వెనకబడిందని విమర్శించారు. కూటమిలోని రాజకీయ నిరుద్యోగులకు లబ్ధి చేకూర్చేందుకుగాను అధికారంలోకి వచ్చిన రోజు నుండి స్కీమ్ వర్కర్లే లక్ష్యంగా రాజకీయ వేధింపులు మొదలుపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను వేధించే ఏ ప్రభుత్వానికీ పుట్టగతులుండవని హెచ్చరించారు. నాయకులు గంధం మణి, గెడి వేణు, రాజా, చందన్ కుమార్, సంఘమిత్రలు సరస్వతి, రేవతి, భూలక్ష్మి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్ డీఎస్పీగా బాలిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) డీఎస్పీగా జి.బాలిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం టాస్క్‌ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడును, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో టీటీడీ విజీఓగా విధులు నిర్వహించిన బాలిరెడ్డి తిరుపతిలోని టాస్క్ ఫోర్సుకు బదిలీ కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని డీఎస్పీ తెలిపారు.

శెట్టిపల్లి గ్రామ సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

శెట్టిపల్లి గ్రామాన్ని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో గత ప్రభుత్వ నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విలీనం చేయడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు మున్సిపల్ కమీషనర్‌కు తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శెట్టిపల్లి గ్రామస్తులు కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. గ్రామంలోని గంట వీధికి వెళ్లడానికి దారి లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. డ్రైనేజీ కాలవలు లేవని, చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని కోరారు. వార్డ్ మెంబర్ వాసు, ముని కేశవులు, హేమంత్, జనసేన నాయకులు వినోద్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, జాని పాల్గొన్నారు.

పేదల పొట్ట నింపడమే సుధీర్ లక్ష్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పేదల పొట్ట నింపడమే లక్ష్యంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అడుగులు వేస్తున్నారని, తన తండ్రి ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకెళ్తున్నారని బొజ్జల బందమ్మ అన్నారు. ఎమ్మెల్యే తల్లి బందమ్మ సోమవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి, అన్నా క్యాంటీన్లను తనిఖీ చేశారు. భోజన నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతలో రాజీ ఉండదని తెలిపారు. ప్రజల కోరిక మేరకు శ్రీకాళహస్తిలో యుద్ధ ప్రాతిపదికన అన్నా క్యాంటీన్ సిద్ధం చేశామని తెలిపారు. ఏరియా ఆసుపత్రి రోగులు, వారి బంధువుల ఆకలి తీర్చేలా ముక్కంటి అన్నదాన పథకం నుంచి నిత్యం భోజనం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు.

తిరుపతిలో వర్షం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నెల రోజులుగా మండుటెండలు, ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజానీకానికి సోమవారం ఉదయం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఉపశమనం కలిగింది. చిరుజల్లులు కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. నగరంలో ఎటు చూసినా రోడ్లన్నీ ముసురు వర్షంతో చిత్తడిగా మారింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం గరుడసేవ జరగనుంది. వేలాది మంది భక్తులు ముందు రోజే తిరుపతికి చేరుకున్నారు. ముసురు వర్షం వల్ల ఇటు తిరుపతితో పాటు తిరుమల కొండ నల్లని మబ్బులతో కనిపించింది. నగరంలో చల్లటి గాలులు వీచడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్రైం న్యూస్

దాడి కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలో ఈ నెల రెండవ తేదీ ఆంజనేయస్వామి జెండా పండుగ గ్రామోత్సవంలో ఇద్దరు వ్యక్తులపై కత్తులతో దాడికి పాల్పడ్డ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారిని కోర్టులో ప్రవేశపెట్టినట్లు వన్‌టౌన్ సిఐ శేఖర్ బాబు పేర్కొన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు సోమవారం మీడియాతో మాట్లాడుతూ గూడూరులో ఈ నెల రెండవ తేదీ ఆంజనేయస్వామి జెండా పండుగ గ్రామోత్సవంలో పాల్గొన్న పట్టణానికి చెందిన అబ్దుల్లా రెహమాన్ అనే యువకుడిపై పెద్ద మసీదు ప్రాంతంలో జెండా గ్రామోత్సవంలో డాన్స్ వేసే విషయంలో రాగిపాటి శ్రీనాథ్, పట్టణానికి చెందిన మరొక యువకుడు ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో శ్రీనాథ్ కత్తితో అబ్దుల్లా రెహమాన్ పై దాడి చేసి గాయపరిచి పారిపోయాడని తెలిపారు. రెహమాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని, దాడికి పాల్పడిన శ్రీనాథ్‌ని తాళమ్మ గుడి సమీపంలో పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. జెండా పండుగ గ్రామోత్సవంలో చిన్న మసీదు ప్రాంతంలో పట్టణానికి చెందిన హరీష్ , యశ్వంత్ అనే ఇద్దరు యువకులు పాల్గొన్నార న్నారు. పట్టణానికి చెందిన మనోజ్, ఓ బాలుడు కలిసి హరీష్, యశ్వంతులపై దాడి చేసి

మాట్లాడుతున్న పోలీసులు

గాయ పరి చారని తెలి పారు. బాధితుల ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసు లు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశా మని వన్ టౌన్ సిఐ శేఖర్ బాబు తెలిపారు. ఈ రెండు కేసుల్లో నిందితులను పోలీసులు అదుపులో తీసుకొని కోర్టులో ప్రవేశపెట్టామని తెలిపారు.

పేలుడు సంభవించిన క్వారీ

క్వారీలో పేలుళ్లు

ఇద్దరికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం

ప్రజాశక్తి -పుంగనూరు: క్వారీలో పేలుళ్ల కారణంగా ఇద్దరికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా మారిన ఘటన మండలం లోని మేలుం దొడ్డి సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. మేకనజామనపల్లికి చెందిన నరేంద్రబాబు క్వారీ నిర్వహి స్తున్నాడు. పుంగనూరు పట్టణానికి చెందిన హుస్సేన్ బాష కుమారులు ఇక్బాల్, అకీఫ్ ఓ వెల్డింగ్ షాపులో పని చేస్తు న్నారు. వారు మేలుం దొడ్డి సమీపంలో క్వారీ వద్ద షెడ్డుని ఏర్పాటు చేసి ఇనుప డోర్లు, కిటికీలు అమర్చేందుకు క్వారీ వద్దకు వెళ్లారు. వెల్డింగ్ చేస్తున్న సమయంలో అందులో నుంచి వచ్చిన నిప్పురవ్వలు నల్ల ముందుపై పడటంతో భారీ పేలుడు సంభవించింది. దీంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో అక్కడ నిర్మించిన షెడ్డు, జనరేటర్, మరి కొన్ని వస్తువులు ధ్వంసమయ్యాయి. వెల్డింగ్ కార్మికులు ఇద్దరు చెల్లాచెదురుగా పడి ఉండడంతో స్థానికులు హుటా హుటిన పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విష మం గా ఉండడంతో వారికి మెరుగైన వైద్యం నిమిత్తం తిరుపతికి తరలిం చారు.

భక్తులకు స్వాగతం పలుకుతున్న ఆలయాధికారులు

గుడిమల్లంకు ఏపీ టూరిజం బస్సులు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: తిరుపతి నుండి గుడిమల్లం పరశురామేశ్వర ఆలయానికి ఏపీ టూరిజం బస్సులు నడపాలని గుడిమల్లం ఆలయ ఛైర్మన్ బత్తల గిరినాయుడు తిరుపతి ఏపీ టూరిజం అధికారులను గతంలో కోరారు. ఈ మేరకుఏపీ టూరిజం వారు స్పందించి సోమవారం టూరిజం బస్సులు నడిపారు. ఈ సందర్భంగా మొదటి టూరిజం బస్సులో వచ్చిన భక్తులకు పూల మాలలు వేసి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ వారికి ఆలయ ఛైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఈవో రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పద్మనాభం నాయుడు, గ్రామ పెద్దలు స్వాగతం పలికారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI
E.P.No.31/2021, O.S.No.779/2009
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati Branch Rep. by its Manager/Foreman ...Decree Holder
V/s
Mrs. K.Vani & Others ..Judgement Debtors
RULE 66 NOTICE TO JDR NO.7
Jdr7) K.Sreenivasulu S/o K.Reddeppa Naidu, a/a 58 Years, D.No.286, Srinivasapuram, Tirupati, Chittoor Dist. Now: Tirupati Dist., Now: D.No.19-13/1-5, Upstairs, Narayanapuram, Tiruchanur Road, Tirupati, Tirupati District.
Please take Rule 66 notice that the above E.P. is posted to 13.11.2024 for your appearance before the above said Honourable Court, Tirupati at 10.30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.
Hearing Date: 13.11.2024
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell: 9440095932

IN THE COURT OF THE PRINCIPAL DISTRCIT JUDGE: ANANTHAPURAM
E.P.NO. 183 / 2023, O.S.NO. 208 / 2018
K.Dhananjaya ...Decree Holder
Vs.
Smt K.Padma & 4 others ...Judgment Debtor
NOTICE UNDER ORDER 21 RULE 64 AND 66 TO JDR'S.
JDr 1) Smt K.Padma, W/o Late K.Adinarayana,
JDr 2) K.Lakshmi Narayana, S/o Late K.Adinarayana,
JDr 3) K.Hithishi, S/o Late K.Adinarayana,
JDr 4) K.Chandra Sekhar, JDr 5) K.Bujjamma, W/o K.Chnadra Sekhar,
All are residing at D.No. 5-69/17/2, Sri Krishna Nagar, 9th Cross, M.R.Palli, Tirup Town, Tirupati District.
Please take notice that the petitioner/D.hr filed the above Execution petition for attachment of sale of immoveable property belonged to J.dr's, against you and the same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 18-10-2024 at 10.30 a.m., failing which the matter will be decided exparte.
Hearing Date: 18-10-2024
//by order of court//
AVULA PURUSHOTHAM, Advocate, Tirupati
P.SARATH BABU, Advocate, Ananthapuram

IN THE COURT OF THE HON'BLE IV ADDL., DISTRICT JUDGE, TIRUPATI
Execution Petition No. 44 /2024
Arbitration Case. No. 154 /2013
Between:
M/s. Shriram Finance Limited, Tirupati Branch rep., by its S.P.A. Holder Ch.Murali ..... **Decree Holder**
And:
1. A.Dhanalakshmi
2. G.Muneendra ..... **Judgment debtors**

NOTICE TO J.Dr No.2 U/o XXI, R 22 C.P.C
To
G.Muneendra, S/o.Subramanyam, D.No.1-25, Pathakalava, Pudipatal, Tirupati Rural Mandal & District.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount in the above Arbitration Case and the above E.P.is posted to your appearance before the above said Hon'ble Court on 25-10-2024 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as afore said the matter will be decided as ex-Parte in your absence.
Hearing Date: 25-10-2024
Time: 10:30AM.
(By Order of the Court)
V.Upendra Reddy, M.A., B.L.,
Advocate for Petitioner/D. Hr

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, GUDUR
I.P No 10 / 2024
Kalupudi Subba Reddy **...Petitioner**
V.S
1. Bulagakula.Jeevan Reddy and others **...Respondents**

Whereas the petitioner filed the above insolvency petition before this Hon'ble court praying to declare him as insolvent and discharge him from the debts of the creditors. As such the Hon'ble court calls for objections from general public by way of this publication. As such anybody have objections in regard to above said insolvency petition, you are directed to appear before the above named court on 21-10-2024 and filed the objections. If anybody not attended before the above named court on the above mentioned date, the court determined that no objections from anybody in the above said insolvency petition.
S.Gangi Reddy M.A,B.L
Advocate for the plaintiff
Cell No :9440658156

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT TIRUPATI
I.A.No.453 / 2024, I.A.No.316 / 2024
O.S.No.57 / 2024
1. M. Harisankar Rao, S/o.M.Subbarayudu, aged about 39 years.
2. C.Vineeth, S/o.C.Sreerama Raju, aged about 38 years. ...Petitioners/Plaintiffs

V/s
1) M/S.K.G.K. Properties, rep. by it's Managing Partner Kuppala Giridhar Kumar, S/o.Late K.Subramanyam, aged about 57 years, holding it's office at D.No.6-8-1192, N.G.O.'s colony, K.T.Road, Tirupati Town, Tirupati Urban Mandal, Tirupati District
2) Kuppala Giridhar Kumar, S/o.Late K.Subramanyam, aged about 57 years, Managing Partner of M/s.K.G.K. Properties, residing at D.No.6-8-1192, N.G.O.'s colony, K.T.Road, Tirupati Town, Tirupati Urban Mandal, Tirupati District.
3) Smt.K.Manjula, W/o.K.Giridhara Kumar, aged 52 years, r/o. D.No.6-8-1192, NGO's Colony, KT Road, Tirupathi. A.P. State. Pin 517501.
4) Sri Kuppala Ram Charan Kumar, S/o.K.Giridhara Kumar, aged about 27 years, r/o. 6-8-1192, NGO's Colony, KT Road, Tirupathi. A.P. State. Pin 517501.
5) Sri Kuppala Nilesh Kumar, S/o.K.Giridhara Kumar, aged about 28 years, r/o. 6-8-1192, NGO's Colony, KT Road, Tirupathi. A.P. State. Pin 517501.
6) Sri E. Annapoorna, S/o E.J.Venkata Prasad, D/o.C. Venkataiah Naidu, aged about 50 years, r/o. 19-13-13/26K, 6th Cross, Narayanapuram, Tirupati Town.
7) Smt.Panduru Muni Lakshmi, W/o.K.S. Chandrasekhar, aged about 45 years, D.No. 16-847/4/C, Revenue Ward no. 16, Sree Rama Nagar colony, Srikalahasthi Town.
8) Smt. T.L. Varalakshmi, W/o.Kamatam Reddy Prasad, aged about 54 years, D.No.10-17/6, S.V.U. Non-Teaching colony, Nalanda Nagar, Extension, Thummalagunta Panchayath, Tirupati, Tirupati District.
9) Sri Kanchiraju Muni Sasidhar, S/o.K.Munikrishnama Raju, aged about 49 years, D.No.61, Khadi colony, K.T. Main Road, Tirupati Town, Tirupati District.
10) Sri Kona Anil Kumar, S/o. Dhananjaya Naidu, aged about 49 years, D.No. 18- 2-163, Ashok Nagar, Tirupati Town, Tirupati District.
11) Sri Majjiga Deepak, S/o.Majjiga Chandrasekhar, aged about 32 years, D.No.15-36/2, Padmavathi Nagar, M.R.Palle Area, Tirupati - 2, Tirupati Urban Mandal, Tirupati District.
12) Sri Manyam Surya Narayana,S/o.Manyam Krishnam Setty, aged about 55 years, D.No.7-69, Bhajanagudi Veedhi, Pudipatla Village, Tirupati Rural Mandal, Tirupati District.
13) Sri Apparala Chennakesava Rao, S/o.A.Rangaiah, D.No.20-2-548/A1, Maruthi Nagar, Korlagunta, Tirupati, Tirupati District.
NOTICE/SUMMONS TO THE RESPONDENTS/DFENDANTS No.3 TO 13
The above I.A.No.453 of 2024 & I.A.No.316 of 2024 in O.S.No.57 of 2024 were filed by the petitioner/plaintiff for grant of permanent injunction against the respondents/defendants no.3 to 13 and also filed u/o-1 Rule-10 application for adding of the necessary parties for cancellation of the documents and the same is posted to 08-11-2024 for your appearance either in person or through counsel for objections if any, else the matter will be decided exparte.
M.G.VIJAY KUMAR
D.YOGESWARA BABU
Advocates Tirupati, Tirupati District.
Cell No.9963971559

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO.205 OF 2024
I.A.NO. 290 OF 2022, O.S.NO.95 OF 2013
Eriki Mahesh rep.by his Special power of Attorney, Dr.Yerabolu Narendra Reddy ....Petitioner/Defendant No.9
Vs.
Mabbu Siddharth and others ...Respondents
Substituted service of notice to the Respondent No. 4 to 6, 9 to 13
To 4. Mabbu Geethanjali, W/o Late Mabbu Subbarami Reddy,
5. Mabbu Venkatesh, S/o Late Mabbu Subbarami Reddy,
6. Mabbu Soni, D/o late Mabbu Subbarami Reddy, R4 to R6 are residing at D.No.14-1-50, Nehru Street, Tirupati, Chittoor District.
9.Eriki Murali, S/o Late Eriki Balasubramanyam Reddy, residing at D.No.19-8-60, Hathiramji colony, Tirupati, Chittoor district.
10. M.Dhananjaya Reddy, S/o M.Ramachandra Reddy
11. M.Deenadayal reddy, S/o M.Ramachandra Reddy
12. Smt.Padmavathi, D/o M.Ramachandra Reddy
13. Smt. Gowri, D/o M.Ramachandra Reddy
No.10 to 13 are residing at D.No.39, Nehru Street, Tirupati town and district (Proposed respondents)
Sir/Madam,
Please take notice that the above Petition by the petitioner/defendant no.9 and the same stands posted to 21.10.2024 for your notice at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.
/by order of court/
Sd/-A. Madhavi
Advocates for Petitioner/Defendant No.9

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO.206 OF 2024
I.A.NO. 290 OF 2022, O.S.NO.95 OF 2013
Eriki Mahesh rep.by his Special power of Attorney, Dr.Yerabolu Narendra Reddy ....Petitioner/Defendant No.9
Vs.
Mabbu Siddharth and others ...Respondents
Substituted service of notice to the Respondent No. 4 to 6, 9 to 13
To 4. Mabbu Geethanjali, W/o Late Mabbu Subbarami Reddy,
5. Mabbu Venkatesh, S/o Late Mabbu Subbarami Reddy,
6. Mabbu Soni, D/o late Mabbu Subbarami Reddy, R4 to R6 are residing at D.No.14-1-50, Nehru Street, Tirupati, Chittoor District.
9. Eriki Murali, S/o Late Eriki Balasubramanyam Reddy, residing at D.No.19-8-60, Hathiramji colony, Tirupati, Chittoor district.
10. M.Dhananjaya Reddy, S/o M.Ramachandra Reddy
11. M.Deenadayal reddy, S/o M.Ramachandra Reddy
12. Smt.Padmavathi, D/o M.Ramachandra Reddy
13. Smt. Gowri, D/o M.Ramachandra Reddy
No.10 to 13 are residing at D.No.39, Nehru Street, Tirupati town and district (Proposed respondents)
Sir/Madam,
Please take notice that the above Petition by the petitioner/defendant no.9 and the same stands posted to 21.10.2024 for your notice at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.
/by order of court/
Sd/-A. Madhavi
Advocates for Petitioner/Defendant No.9

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO.207 OF 2024
I.A.NO. 290 OF 2022, O.S.NO.95 OF 2013
Eriki Mahesh rep.by his Special power of Attorney, Dr.Yerabolu Narendra Reddy ....Petitioner/Defendant No.9
Vs.
Mabbu Siddharth and others ...Respondents
Substituted service of notice to the Respondent No. 4 to 6, 9 to 13
To 4. Mabbu Geethanjali, W/o Late Mabbu Subbarami Reddy,
5. Mabbu Venkatesh, S/o Late Mabbu Subbarami Reddy,
6. Mabbu Soni, D/o late Mabbu Subbarami Reddy, R4 to R6 are residing at D.No.14-1-50, Nehru Street, Tirupati, Chittoor District.
9. Eriki Murali, S/o Late Eriki Balasubramanyam Reddy, residing at D.No.19-8-60, Hathiramji colony, Tirupati, Chittoor district.
10. M.Dhananjaya Reddy, S/o M.Ramachandra Reddy
11. M.Deenadayal reddy, S/o M.Ramachandra Reddy
12. Smt.Padmavathi, D/o M.Ramachandra Reddy
13. Smt. Gowri, D/o M.Ramachandra Reddy
No.10 to 13 are residing at D.No.39, Nehru Street, Tirupati town and district (Proposed respondents)
Sir/Madam,
Please take notice that the above Petition by the petitioner/defendant no.9 and the same stands posted to 21.10.2024 for your notice at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.
/by order of court/
Sd/-A. Madhavi
Advocates for Petitioner/Defendant No.9

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO.208 OF 2024
I.A.NO. 291 OF 2022, O.S.NO.95 OF 2013
Eriki Mahesh rep.by his Special power of Attorney, Dr.Yerabolu Narendra Reddy ....Petitioner/Defendant No.9
Vs.
Mabbu Siddharth and others ...Respondents
Substituted service of notice to the Respondent No. 4 to 6, 9 to 13
To 4. Mabbu Geethanjali, W/o Late Mabbu Subbarami Reddy,
5. Mabbu Venkatesh, S/o Late Mabbu Subbarami Reddy,
6. Mabbu Soni, D/o late Mabbu Subbarami Reddy, R4 to R6 are residing at D.No.14-1-50, Nehru Street, Tirupati, Chittoor District.
9. Eriki Murali, S/o Late Eriki Balasubramanyam Reddy, residing at D.No.19-8-60, Hathiramji colony, Tirupati, Chittoor district.
10. M.Dhananjaya Reddy, S/o M.Ramachandra Reddy
11. M.Deenadayal reddy, S/o M.Ramachandra Reddy
12. Smt.Padmavathi, D/o M.Ramachandra Reddy
13. Smt. Gowri, D/o M.Ramachandra Reddy
No.10 to 13 are residing at D.No.39, Nehru Street, Tirupati town and district (Proposed respondents)
Sir/Madam,
Please take notice that the above Petition by the petitioner/defendant no.9 and the same stands posted to 21.10.2024 for your notice at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.
/by order of court/
Sd/-A. Madhavi
Advocates for Petitioner/Defendant No.9

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO.209 OF 2024
I.A.NO. 291 OF 2022, O.S.NO.95 OF 2013
Eriki Mahesh rep.by his Special power of Attorney, Dr.Yerabolu Narendra Reddy ....Petitioner/Defendant No.9
Vs.
Mabbu Siddharth and others ...Respondents
Substituted service of notice to the Respondent No. 4 to 6, 9 to 13
To 4. Mabbu Geethanjali, W/o Late Mabbu Subbarami Reddy,
5. Mabbu Venkatesh, S/o Late Mabbu Subbarami Reddy,
6. Mabbu Soni, D/o late Mabbu Subbarami Reddy, R4 to R6 are residing at D.No.14-1-50, Nehru Street, Tirupati, Chittoor District.
9. Eriki Murali, S/o Late Eriki Balasubramanyam Reddy, residing at D.No.19-8-60, Hathiramji colony, Tirupati, Chittoor district.
10. M.Dhananjaya Reddy, S/o M.Ramachandra Reddy
11. M.Deenadayal reddy, S/o M.Ramachandra Reddy
12. Smt.Padmavathi, D/o M.Ramachandra Reddy
13. Smt. Gowri, D/o M.Ramachandra Reddy
No.10 to 13 are residing at D.No.39, Nehru Street, Tirupati town and district (Proposed respondents)
Sir/Madam,
Please take notice that the above Petition by the petitioner/defendant no.9 and the same stands posted to 21.10.2024 for your notice at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.
/by order of court/
Sd/-A. Madhavi
Advocates for Petitioner/Defendant No.9

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO.210 OF 2024
I.A.NO. 291 OF 2022, O.S.NO.95 OF 2013
Eriki Mahesh rep.by his Special power of Attorney, Dr.Yerabolu Narendra Reddy ....Petitioner/Defendant No.9
Vs.
Mabbu Siddharth and others ...Respondents
Substituted service of notice to the Respondent No. 4 to 6, 9 to 13
To 4. Mabbu Geethanjali, W/o Late Mabbu Subbarami Reddy,
5. Mabbu Venkatesh, S/o Late Mabbu Subbarami Reddy,
6. Mabbu Soni, D/o late Mabbu Subbarami Reddy, R4 to R6 are residing at D.No.14-1-50, Nehru Street, Tirupati, Chittoor District.
9. Eriki Murali, S/o Late Eriki Balasubramanyam Reddy, residing at D.No.19-8-60, Hathiramji colony, Tirupati, Chittoor district.
10. M.Dhananjaya Reddy, S/o M.Ramachandra Reddy
11. M.Deenadayal reddy, S/o M.Ramachandra Reddy
12. Smt.Padmavathi, D/o M.Ramachandra Reddy
13. Smt. Gowri, D/o M.Ramachandra Reddy
No.10 to 13 are residing at D.No.39, Nehru Street, Tirupati town and district (Proposed respondents)
Sir/Madam,
Please take notice that the above Petition by the petitioner/defendant no.9 and the same stands posted to 21.10.2024 for your notice at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.
/by order of court/
Sd/-A. Madhavi
Advocates for Petitioner/Defendant No.9

గంజి మాధవయ్య బాధ్యతల స్వీకరణ

పదవీ బాధ్యతలు చేపడుతున్న గంజి మాధవయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి కోఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ తనూజారాణి నేతృత్వంలో మొదట రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర పద్మాశాలి డెవలప్‌మెంటు అండ్ డెవలవ్‌వెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గంజి మాధవయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గంజి మాధవయ్య మాట్లాడుతూ నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆశీస్సులతోనే తాను ఈ పదవి చేపట్టానన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యాక్రమాల్లో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందరికీ అందుబాటులో వుంటానని తెలిపారు.

ఎంపిడివోను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పెళ్లకూరు: పెళ్లకూరు మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ప్రమీల రాణికి మండల టిడిపి నాయకులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల నాయకులు సోమవారం శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అనంతరం మండలంలో అభివృద్ధి పనులకు సహకరించాలని ఆమెను కోరామని తెలిపారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి -దొరవారిసత్రం: స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సోమవారం తొగరాముడి పిహెచ్‌సి పరిధిలోని తళ్లంపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 40 ఏళ్ల పైబడిన మహిళలందరూ మూడేళ్లకో సారి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తొగరాముడి పిహెచ్‌సి పరిధిలోని 3 విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించామని తెలిపారు. శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొగరాముడి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తరుణ్ సాయికుమార్, స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎవి.చైతన్య భాను, సర్పంచ్ ఎం వీణ, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మస్తాన్, పిహెచ్ ఎన్ వరలక్ష్మి, సూపరువైజర్లు ఎస్ జనార్ధనయ్య, విజయలక్ష్మి, ఎంల్ హెచ్‌పిపి రనూష, ఏఎన్ఎం రమాదేవి, మేల్ అసిస్టెంట్ జనార్దన్, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి చేయూత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థి చదువు కోసం పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇసనాక శ్రీనివాసులు రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు ఇసనాక మహేష్ రెడ్డి సాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టణంలో బిఎస్‌సి చదువుతున్న పేద విద్యార్థిని నీరజకు క్లబ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రోటీరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, దువ్వూరు రవీంద్రా రెడ్డి, కృష్ణంరాజు , విజయభాస్కర్ రెడ్డి, బాబు సనత్ రెడ్డి , వాసు, బొమ్మిడి శ్రీనివాసులు, రాంప్రసాద్, బలరామి రెడ్డి, నాగులు, గిరిబాబు పాల్గొన్నారు.

అందని అన్నప్రసాదం

శ్రీవారి భక్తులకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తిరుమల నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించే గరుడ సేవలో పాల్గొనేందుకు శ్రీవారి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి కాలినడకన తిరుమలకు పాదయాత్రగా భారీ సంఖ్యలో తరలి వెళు తుంటారు. ఇటు తమిళనాడు నుండి రాలయచెరువు మీదుగా వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు బాగా అందుతున్నాయి. కాని చంద్రగిరి మీదుగా కాలి నడకన శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్లు రహదారిలో తిరుమలకు వెళ్లే భక్తులకు ఎలాంటి అన్నప్రసాదాలు అందక, కనీసం తాగేందుకు నీళ్లు కూడా కరువై పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుంచి రెండు వారాల క్రితం పాదయాత్రలుగా బయలుదేరి రాయల చెరువు కట్ట కింద ఉన్న రాయల మండపం వద్దకు భక్తులు సోమవారం చేరుకుని విశ్రాంతి తీసుకున్నారు. కాలి నడకన వచ్చే భక్తులకు రామచంద్రాపురం వద్ద శ్రీవారి భక్తులకు ఉదయం నుంచి సాయంత్రం మూడు గంటల వరకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించి అలిపిరి నడక మార్గం ద్వారా తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు.

కర్నాటక నుండి చంద్రగిరి మీదుగా కాలినడకన శ్రీవారి మెట్టు మార్గాన తిరుమలకు భక్తులు వెళ్లేందుకు భారీగా తరలివచ్చారు. కానీ చంద్రగిరి మార్గంలో శ్రీవారి భక్తులకు శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్లు వద్ద టిటిడి తాగునీరు, అన్న ప్రసాదాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పాదయాత్రగా వచ్చే భక్తులు మార్గమధ్యంలో విశ్రాంతి తీసుకునేందుకు షెడ్లు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఇకనైనా టిటిడి ఉన్నతాధికారులు స్పందించి శ్రీవారి మెట్లు మార్గం ద్వారా నడిచి వెళ్లే భక్తులకు అన్న ప్రసాదాలు, తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు షెడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది.

అటవీ అధికారులకు నక్షత్ర తాబేలు అప్పగింత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలో అరుదైన నక్షత్ర తాబేలును జనసేన నాయకులు రక్షించారు. ఆదివారం రాత్రి చిల్లకూరు నుండి గూడూరు పట్టణానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా బాబా గుడి సమీపంలో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలతో ప్రమాదానికి చేరువగా వున్న అరుదైన నక్షత్ర తాబేలును గుర్తించి జనసేన నాయకులు రక్షించారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు హారిక, చిన్న రమణయ్యకు సమాచారం ఇచ్చి గూడూరు జనసేన కార్యాలయంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అటవీశాఖ అధికారులకు నక్షత్ర తాబేలును అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యాలయం వద్ద తాబేలును స్థానికులు ఆసక్తి చూశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది కృష్ణయ్య, జనసేన నాయకులు మోహన్, మనోజ్, క్రాంతి, నాగార్జు న, భాస్కర్, సాయి కిరణ్, తిరుపాలు పాల్గొన్నారు.

అటవీ అధికారులకు నక్షత్ర తాబేలుకు అందిస్తున్న జనసేన నాయకులు

కల్పవృక్ష వాహనంపై కళ్యాణ వెంకన్న

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు సోమవారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడు కల్పవృక్ష వాహనంపై విహరించారు. వాహనం ముందు భక్త బృందాలు, చెక్క భజనలు, కోలాటాలతో స్వామిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా సాగింది. అనంతరం ఉదయం 10.30 గంటల నుండి వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4.30 నుండి 6.30 గంటల వరకు శ్రీవారి ఊంజలసేవ అత్యంత వైభవంగా నిర్వ హించారు. రాత్రి 7 నుండి 10 గంటల వరకు సర్వభూపాలవాహనం పై శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు విహరించారు.

ఆకట్టుకున్న కళా రూపాలు

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో దేవతా మూర్తుల రూపాలతో వేషధారణ ప్రదర్శించిన కళాకారులు పలువురిని అభినందించారు.

సారె సమర్పణ

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు తిరుపతి రూరల్ మండలం అవిలాల, లింగేశ్వర నగర్, సాయి నగర్, గాంధీపురం, పేరూరు, తుమ్మల గుంట పంచా యతీల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. చిన్నగొట్టిగల్లు మండలం నుంచి భాకరాపేట, చట్టేవారి పాలెం నుంచి సారె తీసుకొచ్చి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సారె తెచ్చిన భక్తులను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమా రులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు సాదరంగా ఆహ్వానించి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం భక్తులు అందరికీ ప్రసాదా లు పంపిణీ చేశారు.

నేడు గరుడ వాహన సేవ

తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు మంగళవారం రాత్రి గరుడవాహన సేవకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. తుమ్మలగుంట గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలు, తిరుపతి నగరం నుంచి ఎక్కువ మంది భక్తులు గరుడ వాహన సేవకు తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. గతంలో జరిగిన ఉత్సవ ఏర్పాట్లను దృష్టిలో వుంచుకుని ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు.

పెండింగ్ పన్నులు వసూలు చేయండి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: నగరంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని, పెండింగ్ పన్నులు వసూలు చేయాలని కమిషనర్ ఎన్ మౌర్య అధికారులను ఆదేశించారు. కమిషనర్ సోమవారం అధికారులతో మాట్లాడుతూ నగరంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పన్నులు వసూలు చేయాలని రెవెన్యూ అధికారు లను ఆదేశించారు. ప్రతి రోజూ చెత్త సేకరణకు వాహనాలు వెళ్లాలని, ఇంటి వద్దే తడి, పొడి చెత్త వేరు చేసి తీసుకోవాలన్నారు. హోటల్స్, ఎక్కువ జన సంచారం ఉన్న ప్రాంతాల్లో రాత్రి స్వీపింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. టీడీఆర్ బాండ్లు వివరాలు సిద్ధం చేయాలన్నారు. శెట్టిపల్లి భూముల వివరాలు, లబ్ధిదారుల వివరాలు సిద్ధం చేయాలని అన్నారు. అనధికారిక లేఔట్స్, బిల్డింగ్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదన్నారు. నగరంలో ఆక్రమణలు తొలగించాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు రోశయ్య మృతి

ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

ప్రజాశక్తి -సత్యవేడు: టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మాచర్ల రోశయ్య హఠాన్మరణం పట్ల ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నారాయణవనం జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిలారి రోశయ్య ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తనకు అన్నీ విధాలుగా అండగా నిలిచి తన గెలుపునకు కృషి చేశారన్నారు. రోశయ్య స్వతహాగా ఆడిటర్ కావడంతో సత్యవేడు టిడిపి ఎన్నికల ఖర్చు లెక్కలు సైతం చక్కబెట్టారన్నారు. ఆయన హఠాన్మరణం తనను తీవ్రంగా కలచివేసిందని, రోశయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకునేలా తనవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. రోశయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్ ప్రగాఢ సంతాపం తెలిపారు.

వన్యప్రాణుల వారోత్సవ పోటీల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ :

స్థానిక తిరుపతిలోని ఎస్వీ జూ పార్క్‌లో నిర్వహించిన జాతీయ వన్యప్రాణుల వారోత్సవాల పోటీల్లో విశ్వం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. చిత్రలేఖనం, వ్యాస రచన పోటీల్లో విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. వ్యాస రచన పోటీల్లో టీ భావన్‌కృప, ప్రథమ, జయసూర్య ద్వితీయ బహుమతులు, చిత్రలేఖనం పోటీల్లో తృతీయ బహుమతి సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జూ పార్క్ అధికారులు అవార్డులు, ప్రశంసాపత్రాలను ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను విశ్వం స్కూల్స్ అధినేత డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్ విశ్వచందన్ రెడ్డి, విశ్వశ్రీ అభినందించారు.

'టిటిడి బోర్డులో స్థానం కల్పించాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): హైందవ ధర్మాన్ని కాపాడటానికి టిటిడి బోర్డులో తిరుపతి స్థానిక మహిళగా చోటు కల్పించాలని సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్, శ్రీవారి భక్తురాలు డాక్టర్ జిఎన్.సుధావాణి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుండి శ్రీవారిపై అపార భక్తి విశ్వసాలు కలిగి, తిరుమల శ్రీవారి సన్నిధిలో కైంకర్యాలు, గాడి తప్పుతున్న ధర్మాన్ని సరి చేయడానికి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. తిరుమల స్వామికి నిర్వహించే అర్జిత సేవల్లో శనివార వ్రతం నిర్వహించాలని గతంలో టిటిడి కార్యనిర్వహణాధికారి వారికి వివరించామన్నారు. ఈ సమావేశంలో హేమలత, పూర్ణిమ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

పార్టీ వ్యతిరేకులకు స్థానం ఉండదు: టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పార్టీ వ్యతిరేకులకు టిడిపిలో స్థానం ఉండదని ఆ పార్టీ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు నరసింహ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో టిడిపిని వీడి వైసిపిలో చేరిన కొందరు కార్యకర్తలు, మళ్లీ సొంత గూటికి రావాలంటే తలుపులు తెరుచుకోవంటూ చక్రాల ఉషాను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడారు.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :

పుత్తూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే క్వార్టర్స్‌లో నాగలమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్న నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఐదవ రోజు సోమవారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో శ్రీ మానసా దేవి భక్తులకు దర్శన మిచ్చారు. ఉభయదారులుగా ఎబ్బూరు శ్రీదేవి, మోహన్ కుటుంబ సభ్యులు వ్యవహారించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
O.S NO 239 / 2021
Desireddy.Parandami Reddy ... **Plaintiff**
V.S
1. Chunduru.Vijayamma and 3 Others ...**Defendants**

Summons

To
D3. Chunduru.Arun Kumar, Son of late Raghuramaiah, C/o Syam Povisons, Besides Indian Tea centre Mythyalapeta, Gudur town, Tirupathi Dt.
D4. Vankayala.Supraja, D/o late Raghuramaiah, C/o Syam Povisons, Besides Indian Tea centre Mythyalapeta, Gudur town, Tirupathi Dt.

Whereas the plaintiff filed the suit against you for recovery of amount basing on the promissory note dt 5-9-2018 executed by husband of No 1 and father of defendants No 2 to 4 in the suit for Rs 5,00,000/- as his assets are succeeded to all of you and you are jointly enjoying the same, therefore you are held liable to pay the suit amount to the plaintiff. As such No 3 and 4 you are hereby summoned to appear before the above court on 01-11-2024 at 10-30 a.m either personally or through pleader and give answer any on behalf of you. If you are failed to attend before this Hon'ble court on the date specified above and the matter will be determined in your absence.

S.Gangi Reddy M.A,B.L
Advocate for the plaintiff
Cell No :9440658156

ఎస్‌సి కాలనీలో మౌలిక సదుపాయాలు

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : జిల్లాలోని అన్ని ఎస్‌సి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధిత శాఖలు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి చిన్నయ్యతో కలసి పంచాయత్ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, హౌసింగ్ మొదలైన శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా వంద రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని ఎస్‌సి గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్‌సి గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజి, సురక్షిత తాగునీరు, గృహాలు, రోడ్లు కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లాల్లో సంబంధిత శాఖలు (పంచాయత్ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, హౌసింగ్ మొదలైనవి) ఇప్పటికే ఉన్న ఖాళీలను గుర్తించాలని, ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ రా జ్, గ్రామీణ నీటిసరఫరా, గృహనిర్మాణ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి..

దళిత సంఘాల డిమాండ్

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడువేలును విరగ్గొట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బడుగు బలహీన వర్గాల, ప్రజాసంఘాల, దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ ఆశయ పోరాట సమితి దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చూపుడువేలు విరగొట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. త్వరలో ఇదే స్థలంలో కొత్త విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని అందుకు బడుగు బలహీన దళిత సంఘాల నాయకులు పాల్గొని వారు వంతు సహాయ సహకారాలు అందించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుణ్యమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బాదూరు ఎల్లయ్య, మురళి, సురేష్, కృష్ణయ్య, గురవయ్య, బాలకృష్ణ, సుజాత, ప్రభాకర్, బాబు, గంగమ్మ, పుష్ప, లక్ష్మి పాల్గొన్నారు.

ఎంపిడివోను కలిసిన ఉపాధి అధికారి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జి సౌభాగ్యమ్మను ఉపాధి అధనపు అధికారి అవిలాల దేవరి, కందాడు పిఎస్ మాధవి లత, బోర్ మెకానిక్ మునెయ్య, మాజీ ఎంసిఓ ధర్మారెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, స్వీట్లు అందించారు.

చిన్నగొట్టిగల్లు ఎంపిడివోను సన్మానిస్తున్న కూటమి నాయకులు

చిన్నగొట్టిగల్లు: ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన గిడ్డయ్యను మండల కూటమి నాయకులు బెల్లంకొండ మురళి, ఆర్వీ. రమణారెడ్డి, మోహన్ రెడ్డి, కొట్టె శివకుమార్, నాగిరెడ్డి, మాలమహానాడు నాయకులు మురళి, వెంకి, పేపరు బాయ్‌కృష్ణ, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యుల పర్యటన

ప్రజాశక్తి - దొరవారిసత్రం : రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వి శంకర్ నాయక్ దొరవారిసత్రం మండలం శ్రీధనమల్లి గిరిజన కాలనీలో సోమవారం పర్యటించారు. గిరిజనులు పడుతున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా దున్నుకోవడానికి సెంటు భూమి కూడా వారి వద్ద లేదని వాపోయారు. రక్షిత మంచినీటి సరఫరా అధ్వానంగా వుందని, పాచిపట్టిన నీటిని వాటరు బాటిల్లో వారికి అందించారు. వెంటనే ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రయాణం సాగించడానికి రోడ్డు సదుపాయం అధ్వానంగా ఉందని, చిన్నారులకు అంగనవాడీ కేంద్రం లేదని, నివాస స్థలాలు లేక ఇంకా ఉమ్మడి కుటుంబాలుగా జీవిస్తున్నామని, తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో అంధ కారంలో వున్నామని, శ్మశా నానికి దారి లేదని పొలం గట్ల మీద నడిచి వెళ్లాల్సిన దుస్థితి వుందని ఆయనకు తెలిపారు. గిరిజనులు పడుతున్న పలు సమస్యలపై సంబంధిత అధికారులకు తెలిపి సమస్య లను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట దొరవారిసత్రం మండల తహశీల్దారు, ఎంపీడీవో, గృహ నిర్మాణ, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్ తదితర అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షు డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డి ప్రభాకర్, సిపిఎం నాయకులు కెవి మునెయ్య , భీమ్ ఆశయసేన రాష్ట్ర అధ్యక్షులు డమాయి ప్రభాకర్ , వార్డ్ మెంబరు నిర్మలమ్మ, గ్రామ పెద్దలు సుబ్బన్న పాల్గొన్నారు.

శ్రీధనమల్లి గిరిజన కాలనీలో పర్యటిస్తున్న రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు

అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

మా భూములకు రక్షణ కల్పించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: 'పెత్తందార్ల కబ్జా కోరల్లో చిక్కుకున్న మా భూములకు రక్షణ కల్పించండి..' అంటూ కేవీబీపురం మండలం కాళంగి గ్రామానికి చెందిన రైతులు సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు సోమవారం నిరసన తెలిపారు. ఆదరం రెవెన్యూ లెక్క దాఖల సర్వే నెం.168/2లో మాకు 5.15 ఎకరాల సెటిల్మెంట్ భూమి ఉందనీ, అయితే శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఓ ప్రయివేట్ స్కూల్ అధినేత ఆ భూములను కబ్జా చేస్తున్నాడని రైతులు ఆరోపించారు. అడ్డుకుంటే దౌర్జన్యం చేస్తూ కులం పేరుతో దూషిస్తున్నట్లు వాపోయారు. న్యాయం చేయాలని అధికారులను కోరారు.

సరైన నష్టపరిహారం అందిస్తాం: సబ్ కలెక్టర్

ప్రజాశక్తి -కోట : అర్హులైన ప్రతి ఒక్కరికీ సరైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా అన్నారు. సోమవారం కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీ పరిధిలో గ్రామసభను స్థానిక తహశీల్దారు కటారి జయజయరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. భూముల్లో సాగు చేసుకునే పలువురు పేర్లను ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ అధికారుల ప్రకారం ఎకరాకు నాలుగు లక్షల రూపాయలను నష్టపరిహారం చెల్లిస్తారని తెలిపారు. అయితే స్థానికులు నష్టపరిహారం చాలదని, ఎకరాకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరడంతో సబ్ కలెక్టర్ స్పందించి ఈ విషయంలో తమ ప్రమేయం లేదని విజయవాడలోని పై స్థాయి అధికారులకు నివేదికను పంపి సరైన నష్టపరిహారం అందేలా చూస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు కటారి జయ జయ రావు, ఆర్ఐ మధులత, వీఆర్వో శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ అల్లాబక్షు, ఇరిగేషన్ ఏఈ మునిరత్నం, సర్పంచి ఈదూరు తిరుపాలయ్య, కోట ఉప ఎంపీపీ ఉప్పల శేషయ్య గౌడ్, పలు శాఖాధికారులు, కొత్తపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన టిడిపి నాయకులు

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు నుండి ఆర్‌టిసి బస్టాండు వరకు రోడ్డు గుంతలమయమైంది. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి వుండడంతో స్థానిక టిడిపి తిరుపతి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు. దీంతో రాకపోకలకు అంతరాయం లేకుండా ఊపిరి పీల్చుకున్నారు. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ప్రయాణికులు నానా రకాల ఇబ్బందులు పడడం అందరికీ తెలిసిందే. సోమవారం కోట టిడిపి నాయకులు స్పందించి ఆర్‌అండ్‌బి అధికారుల ఆధ్వర్యంలో గుంతల వద్ద చదును చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, మాజీ కోట ఎంపీపీ మాణికల పవన్, కోట టిడిపి ఎంపీటీసీలు షేక్ షంషుద్దీన్, దారా సురేష్, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తిరుపతి రూరల్ మండలం సిమల్లవరం పంచాయతీ గాంధీనగర్ గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సీ.మల్లవరం పంచాయతీ గాంధీనగర్‌కు చెందిన ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు రూరల్ మండలం తహశీల్దారు రామాంజనేయు లు నాయక్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 323 లో సుమారు 30 సెంట్లు ప్రభుత్వ స్థలం వుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆ స్థలాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించి సిమెంట్ ఇటుకలతో నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై కలెక్టర్, తహశీల్దారుకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేయించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఆక్రమణకు గురైన స్థలం విలువ మార్కెట్లో సుమారు రెండు కోట్ల వరకు ఉంటుందని అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న గాంధీనగర్ ప్రజలు

దుర్గాదేవికి సారె తీసుకెళుతున్న ముక్కంటి ఆలయ ఈవో

దుర్గమ్మకు ముక్కంటి సారె

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మకు శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున సోమవారం సారె సమర్పించారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా ముక్కంటి ఆలయం తరపున సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ అర్చక బృందంతో సారె తీసుకుని ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. వీరికి దుర్గాదేవి ఆలయం తరపున పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారికి సారె సమర్పించారు. ఏఈఓ సతీష్ మాలిక్, సూపరింటెండెంట్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు తంబిరెడ్డి తనిజా రెడ్డి అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖ అధికారులతో సమీక్షించారు. మండలంలో ఉపాధి హామీ ఎఫ్‌ఎలను పంచాయతీ సర్పంచ్ అనుమతి లేకుండా తొలగించడం, నియమించడం సరి కాదని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, మండల ప్రోగ్రామ్ ఆఫీసును, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్‌ను నిలదీశారు. ఆ అధికారులు స్పందిస్తూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించలేదని, రాజకీయ కారణాల వల్ల జరిగాయని, మండలంలో సీనియర్ మేట్లు ఏ పంచాయతీలో లేరని తెలిపారు. గతంలో అభివృద్ధి పనులపై ఉపాధి హామీ అధికారులు బిల్లులు చెల్లించలేదని సర్వసభ సమావేశంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు తోట రామచంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడివో కోటేశ్వరావు, టిడిపి నాయకుడి మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ఉపాధి హామీ పథకం ద్వారా చెత్త వ్యర్థాలు కంపోస్ట్ యార్డు పనులు పూర్తి చేశానని 2018 నుండి ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదని తన భార్య బిడ్డలు వీధిన పడ్డామని మాజీ ఎంపీటీసీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పనులకు బిల్లులు చెల్లించలేదని ఉపాధి హామీ అధికారులను నిలదీశాడు. గతంలో పనులతో తమకు ఎమిటి సంబంధం?" అని అధికారి టిడిపి నాయకుడిపై మండిపడ్డారు. ప్రతి సాధారణ సర్వసభ్య సమావేశంలో తూతూ మంత్రంగా గ్రామాలలో తాగునీరు, సైడ్ కాలవలు సమస్యలపై చర్చించడమే తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని, సర్పంచులు చేసిన పనులకు 15 ప్రణాళిక నిధులు కూడా బిల్లులు చేసుకోలేక పోతున్నామని చింతకుంట సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిశీలించి విధిగా పరిష్కరించాలని సర్పంచులు కోరారు.

గూడూరు ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్‌రావు

మధుసూదన్ రావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ఎంపిడివో గా మధుసుదన్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా అనంతసాగరం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తామన్నారు.

పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయం సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలుతో కలిసి ఉచిత ఇసుక విధానంకు సంబంధించిన విలేకర్ల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తక్కువధరకు ఇసుకను ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 88,530 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదని ఇందులో 9,382 మెట్రిక్ టన్నుల ఇసుక బిఎన్ఆర్ పేట, పాలార స్టాక్ యార్డ్‌లో, 79,148 మెట్రిక్ టన్నులు దిగువమానపల్లి స్టాక్ యార్డ్‌లో ఉందన్నారు. ఇసుక ఉచితమని, ఇందుకు సంబంధించి జిల్లాలో రవాణా శాఖ, మైన్స్, సంబంధిత శాఖ అధికారులతో ఏర్పాటైన కమిటీ స్థిరమైన రవాణా ఛార్జీలతో కలిసి ఇసుకను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 92 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అమ్మకం జరిగిందని, ఇసుక అక్రమ రవాణా కట్టడికి పూర్తి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇసుక బుకింగ్‌కు సంబంధించి ఏపీ శాండ్ మేనేజ్మెంట్ సిస్టంని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందని, ఆన్లైన్‌లో ఇసుక కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఇసుక అక్రమ రవాణాపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా, ఇసుక తవ్వకాలు చేస్తున్నా తమకు సమాచారంను టోల్ ఫ్రీ నెంబర్ 08572 299509కు ఇవ్వాలన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పనుల నిమిత్తం గ్రామస్తులు ఇసుకను వినియోగించుకోవచ్చునని ఇందుకోసం జిల్లాలోని 20 మండలాలలో 44 గ్రామాలను గుర్తించడం జరిగిందని, గత 45 రోజులలో 6 వాహనాలను సీజ్ చేసి రూ. 3,60,000లు జరిమానాలు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను కేటాయించడం కోసం ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, మైన్స్ డిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

అండగా ఉంటాం: ఎంపి

- రాజకీయాలకు తావు లేదు
- మాజీ సీఎం పర్యటన రద్దు
- దోషులను కఠినంగా శిక్షించాలి
- రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి మిథున్ రెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: చిన్నారి అదృశ్యం, హత్య బాధాకరమని ఆ కుటుంబానికి వైఎస్సార్‌సిపి అండగా ఉంటుందని రాజంపేట పార్లమెంటు సభ్యుడు పీవీ మిథున్‌రెడ్డి తెలిపారు. అస్పియా అంజుమ్ కుటుంబాన్ని మిథున్‌రెడ్డి సోమవారం పుంగనూరులోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అనంతరం ఎంపి విలేకరులతో మాట్లాడుతూ వారి కుటుంబానికి వైఎస్సార్‌సిపి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. వైఎస్ జగన్ పర్యటన అనగానే కేసులో పురోగతి చేసి నిందితులను అరెస్టు చేశారని, అదే సకాలంలో స్పందించి ఉంటే పాప ప్రాణాలు కాపాడేవారని అన్నారు. ప్రశాంతమైన పుంగనూరులో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. వైఎస్ జగన్ పుంగనూరుకు వచ్చి న్యాయం కోరుతామని ప్రకటించిన తరువాత మంత్రులు స్పందించి వచ్చి తక్షణం చర్యలు చేపట్టారని విమర్శించారు. కేసు పురోగతి ఉండటం వలన వైఎస్ జగన్ పర్యటన రద్దు చేసుకున్నారని తెలిపారు. ప్రజల సమస్యలు, శాంతిభద్రతలపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిందిపోయి అనవసరమైన విషయాలపై శ్రద్ధ చూపుతోందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తాను కుటుంబానికి అండగా ఉంటామన్నారు. చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, నాగభూషణం, షరీఫ్ పాల్గొన్నారు.

వినాయక లైట్స్‌తో

ఆకర్షణీయమైన విద్యుత్ వెలుగులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శుభకార్యాలయాలకు, పండగలకు, గుడులు, గోపరాలు, వేడుకలు, ఉత్సవాలకు ఆకర్షణీయమైన విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయడంలో శ్రీవినాయక లైట్స్ అండ్ సౌండ్స్ అందవేసిన చేయి అని ఆ సంస్థ ప్రొపరేటర్లు పి.చంద్ర, పి.శేషాద్రి తెలిపారు.

స్థానిక అవిలాల పంచాయతీ, గాంధీపురం సమీపంలోని వైకుంఠపురం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ వినాయక లైట్స్ అండ్‌సౌండ్స్‌లో 'ప్రజాశక్తి'తో వారు మాట్లాడుతూ తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, శ్రీనివాస మంగాపురం, అలివేలు మంగాపురం, అప్పలాయగుంట, కోదండరామస్వామి ఆలయం, కపిలతీర్థం, అలిపిరి వంటి టిటిడి అనుబంధ ఆలయాల్లో సైతం వివిధ రకాల ఉత్సవాలకు ఆకర్షణీయమైన విద్యుత్ లైట్స్, ఆర్చులు, వివిధ రకాల దేవతా బొమ్మలను ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 30 సంవత్సరాలుగా విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు గడించామన్నారు. కళ్లు మిరిమిట్లు కలిగేలా విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నో తిరుమలను ఎంత చూసినా తనివితీరనంతగా అలంకరణ చేశామని గుర్తు చేశారు. దేవతామూర్తులను కనులముందు కనిపించే విధంగా, అద్భుత కళాసృష్టితో భక్తులకు నేరుగా స్వామివారిని దర్శించుకుంటున్నామనే రీతిలో కళాకండాలను విద్యుత్ కాంతులతో సృష్టించడం వినాయక లైట్స్ సొంతం. ఇప్పటికే అనేక ఉత్సవాల్లో కోట్లాది మంది భక్తుల మన్ననలు పొందారు. తమ సంస్థ ప్రత్యేకతలు స్టేజీ లైటింగ్, పబ్లిక్ మీటింగ్ అరెంజ్‌మెంట్లు, హైరింగ్ జనరేటర్, పెళ్ళిళ్లు, శుభకార్యాలయాలకు ఆకర్షణీయమైన లైటింగ్స్, డెకరేషన్, ఆర్కెస్ట్రా, ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9959924920ను సంప్రదించాలని కోరారు.

అందిన అర్జీలపై ప్రతివారం సమీక్ష: కలెక్టర్

ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్‌ఒ బి.పుల్లయ్య, ట్రైనీకలెక్టర్ హిమ వంశీ, చిత్తూరు ఆర్‌డిఒ శ్రీనివాసులుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మొత్తం 127 అర్జీలు అందగా శాఖల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 110, జిల్లా పంచాయతీరాజ్ 1, జిల్లా విద్యాశాఖ 1, ఐసిడిఎస్ 1, డిఆర్‌డిఏ 2, పోలీస్ శాఖ 3, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 1, విభిన్న ప్రతిభావంతులు శాఖ 1, చిత్తూరు మున్సిపాలిటీ 3, వ్యవసాయశాఖ 1, నేషనల్ హైవే 2, హౌసింగ్ శాఖ 1 అర్జీలు అందాయి.

సకాలంలో వినతులు పరిష్కరించాలి: కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక (పిజిఆర్‌ఎస్) ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నగర ప్రజలు వివిధ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రాలు అందించారు. పలు సమస్యలపై కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. గతవారం అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగం 3, ఇంజనీరింగ్ 2, టిడ్కో 1, రెవెన్యూ 1, టీపీవో 1, మెప్మా 1 చొప్పున మొత్తం 9 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్‌ఓ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, ఎంఈ వెంకట రామిరెడ్డి, టీపీవో సుభప్రభ, అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న నగర కమిషనర్

శిశు మరణాలు తగ్గించేలా ప్రణాళికలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ.ప్రభావతి దేవి ఆదేశాలతో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో జిల్లాలో గత ఆగస్ట్, సెప్టెంబర్ నెలలో జరిగిన 6 శిశు మరణాలపై 6 పిహెచ్‌సిలను సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ కేసుల వారీగా వైద్యాధికారి, పర్యవేక్షకులు, ఏఎన్ఎం, ఆశ, అంగన్‌వాడీలతో ముఖాముఖిగా చర్చించి భవిష్యత్తులో శిశు మరణాలు జరగకుండా నివారణ చర్యలలో కచ్చితత్వంతో కూడిన ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకుని సేవలు చేయాలని ఆదేశించారు. గ్రామీణ స్థాయిలోని హైరిస్క్ గర్భవతులకు అన్నీ పరీక్షలు నిర్వహించి ప్రణాళిక ద్వారా కాన్పుకు వారం రోజులు ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ లత, డాక్టర్ శిరీష, తిరుపతి మెటర్నిటీ నుంచి డాక్టర్ స్పందన, నర్సింగ్ హోమ్స్ నుంచి డాక్టర్లు బాబు, ధనలక్ష్మి, అసిస్టెంట్ సిడిపిఓ డాక్టర్ జానకిరావు పాల్గొన్నారు.

9 వరకు

నూతన మద్యం పాలసీ టెండర్లు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 9వ తేదీ నూతన మద్యం పాలసీకి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని అర్బన్ ఎక్సైజ్ సిఐ శ్రీహరి రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఆఫ్‌లైన్‌లో 40 దరఖాస్తులు వచ్చాయని, ఆన్‌లైన్‌లో 40 నుంచి 50 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ రెండు రోజుల వ్యవధిలోని దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో వారి దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు ఎక్సైజ్ ఆఫీస్‌లో చలానా, డిడి సమర్పించాలని కోరారు. 11వ తేదీ షుగర్ ఫ్యాక్టరీ కళ్యాణ మండపంలో లాటరీ పద్ధతిలో జిల్లా కలెక్టర్ సమక్షంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

పేదవారికి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం, టైలరింగ్ నేర్పించడం ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకోగల సామర్థ్యం పెరుగుతుందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిఎంజి రఘురాం పేర్కొన్నారు. నగరంలోని ఇరువారం పిహెచ్ కాలనీలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ శిక్షణ ప్రాంగణంలో టైలరింగ్ శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. సిఎంజి రఘురాం మాట్లాడుతూ ఐఓసీఎల్ కార్పొరేషన్ ద్వారా ఇప్పటికీ ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి వారి అభివృద్ధికి దోహదపడడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ పేద మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి కుట్టు మిషన్లు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్‌ఏసి అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్ చంద్ర మాట్లాడుతూ కుట్టు మిషన్లు నేర్పించే తరగతి గదుల నిర్మాణం కోసం ఐఓసిఎల్ వారు రూ.18,65,000 ఖర్చు చేసిందని, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. చిత్తూరు డిఎస్‌డిఓ గుణశేఖర్, ఐఓసిఎల్ సీనియర్ ఆపరేషన్ మేనేజర్ నారాయణ, ఆపరేషన్ మేనేజర్ చైతన్య, ఎన్ఏసి ఇంచార్జ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

'గాజా పై దాడులు ఆపాలి'

కలెక్టరేట్ ఎదుట సిపిఎం, సిపిఐ నాయకుల నిరసన

కలెక్టరేట్ ఎదుట వామపక్ష నేతల నిరసన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గాజాపై ఇజ్రాయిల్ ఆటవిక దాడులు మొదలుపెట్టి ఏడాది అవుతోందని తక్షణమే ఈ యుద్ధాన్ని ఆపాలని, కాల్పులను విరమణ జరిపి ఘర్షణలకు స్వస్తిపలకాలని కోరుతూ సోమవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయిల్ హమాస్ దాడికి ప్రతీకార దాడిపేరుతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై విచక్షణారహితంగా క్రూరమైన దాడులకు దిగిందన్నారు. ఫలితంగా 42వేల మందికిపైగా పాలస్తీనీయులు మరణించారని, వీరిలో మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఆగస్టు 6 నాటికి మృతుల సంఖ్య 85వేలకు పైగా ఉండవచ్చు అని ప్రముఖ మెడికల్ జర్నల్ లాన్సింగ్ అంచనా వేసిందన్నారు. ఇజ్రాయిల్ ఈ యుద్ధోన్మాద చర్యలను ఆపాలని, కాల్పుల విరమణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గాజా ప్రజలకు అండగా ఉండాలని కోరారు. సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు, నాయకులు ఎల్లప్ప, రమణ, సిపిఐ నాయకులు గోపీనాథ్, చంద్ర, రమాదేవి, విజయగౌరీ తదితరులు పాల్గొన్నారు.

'విశాఖ ఉక్కు' ప్రైవేటీకరణను విరమించుకోవాలి

సిపిఎం సిపిఐ నిరసన

ప్రజాశక్తి- పలమనేరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం విరమించుకొని పరిరక్షించాలని సిపిఎం, సిపిఐ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు గిరిధర్ గుప్తా, సిపిఐ నాయకులు మంజునాథ్, చెన్నకేశవులు మాట్లాడుతూ రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలని చూస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ స్వలాభం కోసం పెత్తందారులకు పారిశ్రామికవేత్తలకు మేలు చేకూర్చేలా చూస్తున్నారని ఆరోపించారు. వెంటనే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుర్రప్ప, మహిళా సంఘం నాయకులు ధనమ్మ, ఖైరునిషా, సరోజమ్మ, హారతి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మయ్య, కృష్ణప్ప, రామ్మూర్తి పాల్గొన్నారు.

అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి..

కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం 42 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు కోసం సోమవారం కలెక్టరేట్ వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు జిల్లా అధ్యక్షురాలు లలిత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని, మినీ సెంటర్ల మెయిన్ సెంటర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రాజెక్టులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షకీలా మాట్లాడుతూ ఇప్పటికే అనేకసార్లు అధికారులకు విన్నవించినా స్పందించుకోవడంతో నేడు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు మానుకోవాలని, అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని, బకాయి బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుప్పం ప్రాజెక్ట నాయకురాలు ప్రమీల, సరళ, శాంతిపురం ప్రాజెక్ట అధ్యక్షకార్యదర్శులు శోభ, ఎర్రమ్మ, పుంగనూరు ప్రాజెక్ట అధ్యక్షకార్యదర్శులు లీలావతి, బైరెడ్డిపల్లి ప్రాజెక్ట నాయకులు శ్యామల అనిత, పలమనేరు ప్రాజెక్ట నాయకులు పద్మ, కార్వేటినగరం ప్రాజెక్ట అధ్యక్షురాలు విజయ, నగిరి ప్రాజెక్ట కార్యదర్శి ధనకోటి, ఐరాల ప్రాజెక్ట అధ్యక్షురాలు జమున, అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్నబాధితులు

బోయకొండ బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బోయకొండ బాధితులను ఆదుకోవాలని సోమవారం కలెక్టరేట్ వద్ద బోయకొండ గంగమ్మ దేవస్థానం బాధితుల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, వ్యకాసం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజులు మాట్లాడుతూ బోయకొండ ఆలయ అభివృద్ధి పేరుతో 2019లో గత ప్రభుత్వం 40 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న చిరువ్యాపారస్తుల షాపులను, ఇళ్లను దౌర్జన్యంగా తొలగించడం దారుణమని అన్నారు. వాటిని తొలగించి వాటి స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారని, నిర్మించిన వాటిలో షాపులు కోల్పోయిన వారికి ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ఇల్లు భూములు కోల్పోయిన వారికి ఇంకొకచోట కేటాయిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర లేదన్నారు. గతంలో పోలీసుల్ని ప్రయోగించి దౌర్జన్యంగా బాధితులని ఇబ్బంది పెట్టిన పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న నాయకులు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ ధ్వజమెత్తారు. రెవెన్యూ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన బాధితులకు న్యాయం జరగలేదని అన్నారు. షాపులు, ఇళ్ల ఇల్లు విస్తీర్ణాన్ని సర్వే చేసి ఎండోమెంట్ అధికారులకు ఇస్తే నష్టపరహారం కోసం ప్రయత్నం చేస్తామని ఎండోమెంట్ అధికారులు చెబుతున్నారు, కానీ ఆ పని రెవెన్యూ అధికారులు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోయకొండ భక్తులకు అనేక రకాలసేవలు అందిస్తున్న చిరు వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాధితుల కమిటీ నాయకులు పద్మమ్మ, ఎల్లప్ప, రమణ, బాధితులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కి వినతి..

ధర్నా అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందిస్తూ రేపు సాయంత్రం 4గంటలకు అధికారులతో చర్చలు జరిపి వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దామని హామీ ఇచ్చారు.



గరుడ సేవకు వచ్చే భక్తులకు

అంకితభావంతో సేవలందించండి : ఈవో

సమన్వయంతో భక్తులకు సేవలు అందించండి : అదనపు ఈవో

ప్రజాశక్తి- తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రముఖమైన గరుడసేవకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు హృదయపూర్వకంగా సేవలందించాలని టిటిడి ఈవో జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. గరుడ సేవకు డిప్యూటేషన్ పై నియమితులైన ఉద్యోగులు తమ విధులను పూర్తి అంకితభావంతో నిర్వర్తించాలని, తమ పనిలో తమ హృదయాన్ని అంకితం చేయాలని టీటీడీ ఈవో కోరారు. తిరుమల ఆస్థాన మండపంలో సోమవారం సాయంత్రం ప్రత్యేకంగా సిబ్బందిని ఉద్దేశించి టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో మాట్లాడుతూ ఈ ఏడాది నాలుగు మాడ వీధుల్లోని 183 గ్యాలరీల్లో గరుడసేవ ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేశామన్నారు. గ్యాలరీలలో వేచి ఉన్న యాత్రికుల సౌకర్యాలను పర్యవేక్షించేందుకు ఒక కో-ఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరిష్కరించలేని సమస్య ఏదైనా ఉంటే, ఆలస్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని చెప్పారు. సమన్వయం మరియు సమిష్టి కృషి చాలా ముఖ్యమైనవని అన్నారు. తూర్పు మాడ వీధి 176, దక్షిణం 76, పడమర 129, ఉత్తరం 182 కోసం నాలుగు మాడ వీధులలో 180 గ్యాలరీలలో మొత్తం 563 సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. విధులలో 360 మంది సహాయక సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు.

తిరుమలకు భక్తులు భారీగా చేరుకుంటున్నారని, మంగళవారం ఉదయం 10 గంటలకే గ్యాలరీలన్నీ నిండిపోయే అవకాశాలున్నాయని జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు పాల పంపిణీని ఇప్పటి నుంచే ప్రారంభిస్తామన్నారు. సివిఎస్ఓ శ్రీధర్ మాట్లాడుతూ వాహన సేవలు పూర్తయిన వెంటనే ఎలాంటి అవాంతరాలు లేకుండా భక్తులను బయటకు పంపేందుకు ప్రణాళికబద్ధంగా ప్రతి వీధికి ఒక ఏవిఎస్ఓని ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో యాత్రికులను తరలించేందుకు మాడ వీధులను ఖాళీగా ఉంచుతామన్నారు. అధికారులందరికీ హ్యాండ్ సెట్‌లు అందజేస్తామని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వారు కమాండ్ కంట్రోల్‌ను సంప్రదించి సమస్యను తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. గరుడసేవ రోజున ప్రత్యేకంగా నాలుగు మాడ వీధుల్లో 1500 మంది శ్రీవారి సేవకులతో అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ చేయనున్నట్లు టీటీడీ చీఫ్ పీఆర్వో డాక్టర్ టి.రవి తెలిపారు. అన్నప్రసాదం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రసాదాల మెనూను పక్కాగా ప్లాన్ చేశామని, ఎలాంటి సమస్య లేకుండా పోలీసులు, విజిలెన్స్ సహకారంతో పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, విజిఓ సురేంద్ర, ఇతర సెక్టోరల్ అధికారులు, సీనియర్ అధికారులు, ఇన్‌ఛార్జ్ అధికారులు, డిప్యుటేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి చెన్నై గొడుగులు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ నాడు స్వామివారికి అలంకరించేందుకు హిందూ ధర్మార్థ సమితి చెన్నై నుండి గొడుగులను సోమవారం తిరుమలకు తీసుకొచ్చింది. సమితి ట్రస్టీ ఆర్ఆర్.గోపాల్‌జి ఆధ్వర్యంలో తొమ్మిది గొడుగులను తిరుమలకు తీసుకొచ్చి శ్రీవారి ఆలయం ఎదుట టిటిడి అధికారులకు అందించారు. అంతకు మునుపు ఆదివారం రాత్రి తిరుచానూరు అమ్మవారి గుడికి రెండు గొడుగులను సమర్పించారు.

కల్పవృక్ష, సర్వభూపాల వాహనంపై శ్రీ మలయప్ప

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం ఉదయం శ్రీమలయప్ప స్వామివారు ఉభయదేవేరులతో కలిసి వేణుగోపాలస్వామి అలంకారంలో కల్పవ ృక్ష వాహనంపై రాత్రి సర్వభూపాల వాహనం పై భక్తులకు అభయమిచ్చారు.

కల్పవృక్ష వాహనంపై స్వామివారు

వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

శ్రీవారికి శ్రీవిల్లిపుత్తూరు మాలలు



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవి మాలలు సోమవారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీపెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో టీటీడీ ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, డెప్యూటీ ఈవో లోకనాథం, శ్రీవిల్లి పుత్తూరు ఆలయ రంగరాజన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



ఫల, పుష్ప ప్రదర్శన

వివిధ రాష్ట్రాల కళాకారుల ప్రదర్శనలు

శ్రీవారి నల్ల బంగారం

వందల కోట్ల ఆదాయం

ప్రజాశక్తి- తిరుమల: ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఒకటి. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కొలువై నిత్య కైంకర్యాలతో పూజలు అందుకుంటున్నాడు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన శ్రీవారిని దర్శించుకునే భక్తులతో తిరుమల నిత్యం కిటకిటలాడుతూ ఉంటుంది. స్వామివారికి భక్తులు సమర్పించే విరాళాలు భారీగా ఉంటాయి. ప్రతి రోజు విరాళాల నుంచి వచ్చే ఆదాయం రూ.కోట్లలో ఉంటుంది. విరాళాలతో పాటు భక్తులు తలనీలాలు సమర్పిస్తుంటారు. వీటి ద్వారా టీటీడీకి ఏటా ఆదాయం భారీగా సమకూరుతోంది. భక్తులను సమర్పించిన తలనీలాలను టీటీడీ ఏం చేస్తుంది. వాటి ద్వారా ఆదాయం ఏ స్థాయిలో ఉందో ఇప్పుడు తెలుసుకుందాం.

సంప్రదాయంగా తలనీలాల సమర్పణ

తిరుపతి సమీపంలోని శేషాచలం కొండల్లో శ్రీవారు వెలిశారు. ఈ కొండలను తిరుమల కొండలు అని కూడా పిలుస్తారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల్లో చాలా మంది తలనీలాలను సమర్పిస్తుంటారు. ఈ సంప్రదాయం వందల ఏళ్ల నుంచి కొనసాగుతోంది. తలనీలాలు సమర్పిస్తే స్వామివారి ఆశీస్సులు లభిస్తాయని, కష్టాల నుంచి గట్టెక్కిస్తాడని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. అందుకే భక్తులు తమ తలనీలాలను భక్తిభావంతో దేవదేవుని సమర్పిస్తుంటారు.

టీటీడీకి రూ.కోట్లలో ఆదాయం

భక్తుల సమర్పించిన తలనీలాల విలువ రూ.కోట్లలో ఉంటుంది. టీటీడీ బోర్డు భక్తుల తలనీలాలను వేలం వేస్తూ ఆదాయాన్ని పొందుతోంది. ఒక రిపోర్ట్ ప్రకారం.. భక్తులు సమర్పించిన తలనీలాలను టీటీడీ బోర్డ్ వేలం వేయడం ద్వారా సుమారు రూ.6.39 కోట్లు ఆదాయాన్ని గడించింది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ ప్రతి సంవత్సరం మొదటి గురువారం తలనీలాల వేలాన్ని నిర్వహిస్తుంది.

ఐదు కేటగిరీలుగా విభజన

భక్తులు సమర్పించిన తలనీలాలను వివిధ కేటగిరీలుగా విభజిస్తారు. జుట్టు పొడవు ఆధారంగా 5 అంగుళాల నుంచి 31 అంగుళాల వరకు ఐదు వర్గాలుగా విభజిస్తారు. తలనీలాలను వేలం వేయడానికి ముందు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. మొదట వాటిని ఉడకబెడతారు. ఆ తరువాత శుభ్రంగా కడిగి ఎండబెడతారు. ఆ తరువాత గిడ్డంగుల్లో నిల్వ చేసి వేలం ద్వారా అమ్మకాలు నిర్వహిస్తారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా..

- అధ్వాన రీతిన తూగుండ్రం - పిల్లారి కుప్పం రోడ్డు
- అవస్థలు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

తూగుండ్రం పాలడైరీ వద్ద

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం పాల డైరీ నుంచి పిల్లారి కుప్పం రోడ్డు అధ్వానంగా మారింది. దారి పొడవునా గుంతలు ఏర్పడి పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. కనీస అవసరాలకు ప్రజలు రాకపోకలు సాగించాలంటేనే ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అటు గంగాధర నెల్లూరు, పాల సముద్రం మండల కేంద్రాలకు వెళ్లాలంటే ఈ దారి గుండానే వెళ్ళాల్సి ఉంటుంది. తూగుండ్రం వాణిజ్య కేంద్రం కావడంతో నిత్యం ప్రజలు ఈ దారి నుంచే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. రహదారి మొత్తం గుంతలమయమై అటుగా వెళ్లాలంటేనే నరకప్రాయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. గుంతల రోడ్డు ప్రయాణిస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. ఇంత అవస్థలు పడుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యాడని గ్రామీణ ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

తూగుండ్రం వెటర్నరీ ఆసుపత్రి వద్ద

నిర్లక్ష్యం వీడి.. తీగలు తొలగించి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: విద్యుత్ స్తంభానికి దట్టంగా తీగలు అల్లుకుని ఉండగా అధికారులు వాటిని తొలగించారు. సోమవారం ప్రజాశక్తిలో 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించి విద్యుత్ శాఖ ఏఈ రంగనాథం సిబ్బందిని పురమాయించి తీగలను తొలగించారు. దీంతో స్థానికులు ప్రజాశక్తికి అభినందనలు తెలిపారు.

తీగలు తొలగిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలోని కొల్లాగుంట గ్రామంలో పుత్తూరు జాతీయ రహదారి నుంచి కొల్లగుంట పాత దళితవాడ వరకు సిమెంట్ రోడ్ల పనులు శరవేగంగా సాగుతున్నాయి. సోమవారం పిఆర్ డిప్యూటీ ఇంజనీర్ ఆనంద రెడ్డి పర్యవేక్షణలో సిమెంట్ రోడ్ల పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని శెట్టిగుంట యానాది కాలనీలో కూడా రూ.18లక్షలతో సిమెంట్ రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా గుంతల మయంగా ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న రోడ్లు నేడు సిమెంట్ రోడ్ల ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లతో కళకళలాడుతుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిఈ వెంట పిఆర్ ఏఈ దినేష్, కాంట్రాక్టర్లు పవన్ కుమార్, జయచంద్ర, కార్యదర్శి వాసు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- పాఠశాలకు యుపిఎస్ బ్యాటరీలు వితరణ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని శంకరాయల పేట గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం 1994-95 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు మహ్మదాలి, శ్రీనివాసులు, శ్రీరాములు, ఆనంద, భాస్కర్, దుర్గా, దేవసేన ఉపాధ్యాయులను ఘనంగా దుశ్శాలువాలతో సత్కరించారు. వివిధ రంగాల్లో, ప్రాంతాల్లో స్థిరపడిన 50మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు కంప్యూటర్ విద్యను నిరంతరంగా బోధించేందుకు అవసరమైన రూ.70వేల విలువచేసే యుపిఎస్ బ్యాటరీలను జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ సుదర్శన్‌రాజు కుటుంబానికి ఎస్పీ మణికంఠ చందోలు పోలీస్‌శాఖ నుంచి ఆర్థిక సాయాన్ని అందజేశారు. రూ.లక్ష చెక్కును సుదర్శన్ రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తు పోలీస్ శాఖ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎస్పీ

సిఐకి సత్కారం

సిఐని సత్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: జీడీ నెల్లూరు సిఐ లక్ష్మీనారాయణను జాతీయ సమాచార హక్కు చట్ట సంస్థ జాతీయ అధ్యక్షులు బండి పట్టాభిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినందనలు తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డికె కుమార్, నాయకులు రామ్‌రాజ్, గిరిబాబు, ఆనందబాబు, లోకనాథం, ధనుంజయరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, త్యాగరాజురెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-సోమల: వివిధ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎంపీడీవో నారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. మండలంలోని 15 పంచాయతీలకు గానూ రూ.1.29కోట్లు ఉపాధి హామీ నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

యాదమరి ఎంపీడీవోగా వేణు బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు చేపడుతున్న ఎంపీడీవో వేణు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: యాదమరి ఎంపీడీవోగా కె.వేణు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన చిత్తూరు జెడ్పీ కార్యాలయం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇదివరకు ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో శివరాజ్ గుడిపాల మండలానికి బదిలీపై వెళ్లారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని నూతన బాధ్యతలు చేపట్టిన వేణు ఈ సందర్భంగా తెలిపారు.

ఈవోపీఆర్‌డీగా గోపాల్ ప్రసాద్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల ఈవోపీఆర్‌డీగా గోపాల్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గంగవరం మండలం నుంచి ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఈవోపీఆర్‌డీ రాజేంద్ర బాలాజీ పలమనేరుకు బదిలీపై వెళ్లారు. నూతన బాధ్యతలు చేపట్టిన గోపాల్ ప్రసాద్‌ను పంచాయతీ కార్యదర్శులు, యూనియన్ నాయకులు సదాశివయ్య, రాజశేఖర్, మోహన ప్రసాద్, సురేష్ బాబు కలిసి రాజేంద్ర బాలాజీకి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. గోపాల్ ప్రసాద్‌కు ఘన స్వాగతం పలికారు.

ఈవోఆర్‌డీని సత్కరిస్తున్న కార్యదర్శులు

వైభవంగా దసరా వేడుకలు

ఎస్ఆర్ పురంః అన్నదానం చేస్తున్న ఉభయదారులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని ఆరిమాకులపల్లి గ్రామంలో వెలసిన ఆరిమానిగంగమ్మ ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు జరిగాయి. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేసి విశేష అలంకరణ చేపట్టారు. అనంతరం బుజ్జిరత్నం, శోభ, వనజ, శంకరయ్యలు ఉభయదారులుగా వ్యవహరించారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు హిమాచలపతి రెడ్డి, జలంధర్ నాయుడు, వెంకటరమణ, సిద్దయ్య శెట్టి, మునిరెడ్డి, హేమాద్రి యాదవ్ తదితరులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కార్వేటినగరంలో

కార్వేటినగరం: మండలంలోని డిఎం పురం పంచాయతీ దేరాకండిగా గ్రామంలో వెలసి ఉన్న నైనేరమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం ఉభయదారులుగా ఆముదాల మురళి, నైనేరు సుగుణ వ్యవహరించారు. ఆలయ అభివృద్ధికి రెండు లక్షల 50వేల రూపాయలు వితరణ చేసినట్లు కారునిర్వాకులు ఆనంద్ బుర్ర, భాస్కర్, బొబ్బిలి రెడ్డి పేర్కొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీ పద్మావతి నగరంలో రవీంద్ర ప్రసాద్ ప్రధానోపాధ్యాయుల గృహంలో దేవీ నవరాత్రుల పురస్కరించుకొని బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు సాయంత్రం దుర్గాష్టమి పూజా కార్యక్రమాలు చేపట్టి నైవేద్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.


బంగారుపాళ్యంలో

ఘనంగా ఆర్టిఐ ఏఎస్ సంస్థ వార్షికోత్సవం

ర్యాలీ చేపడుతున్న సంస్థ సభ్యులు

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం నియోజకవర్గం ఆర్టిఐ ఏఎస్ సంస్థ ఆధ్వర్యంలో 19వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం విధి విధానాలను వివరించారు. కార్యక్రమంలో దౌలత్ బాషా, సీనప్ప, దేవరాజు, కుమార్, సత్యవేలు, వీరభద్రప్ప, కోదండపాణి, రాజేంద్ర, మురుగేష్, శంకరప్ప, రామయ్యస్వామి, జలపతి తదితరులు పాల్గొన్నారు.

అద్భుత కళాఖండాల నిలయం లేపాక్షి

- చేనేత వృత్తులచే అపూర్వ ప్రతిమలు
- పర్యాటకుల మెప్పు పొందుతున్న వైనం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అద్భుత కళాకండాలకు నిలయంగా లేపాక్షి విక్రయశాల నిలుస్తోంది. చేనేత వృత్తుల కళాకారుల చేతి నుంచి జాలువారిన అనేక అపూర్వప్రతిమలను ఇక్కడ విక్రయాలు సాగిస్తున్నారు. దేశ విదేశాలనుంచి తిరుమలకు వచ్చే యాత్రికులు, పర్యటకుల మెప్పు పొందుతూ తిరుమలలోని లేపాక్షి ప్రదర్శన విక్రయశాల అందర్ని ఆకట్టుకుంటుండడం గమనార్హం.

పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు వస్తే ఏదో ఒకటి గుర్తుగా కొనుగోలు చేసి తీసుకెళ్లి ఇంట్లో పెట్టుకోవడం ప్రజలకు అలవాటు. ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిరుమలలో గుర్తు కోసం విక్రయాలు సాగించడం మరీ ఎక్కువ. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియాన్ని ఏర్పాటు చేశారు. తిరుమలకు వచ్చే భక్తులు మాత్రం లేపాక్షిలో వస్తువులు కొనేందుకు ప్రాధాన్యం ఇస్తుంటారు. చేతి కళారూపాలకు లేపాక్షి బ్రాండ్‌గా మారిపోయింది. వీరి దుకాణాలు తిరుపతిలోని శ్రీగోవిందరాజు ఆసవమ ఆలయం వద్ద, తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్‌కు సమీపంలో లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి రైల్వేస్టేషన్ వద్దనున్న విష్ణు నివాసం, తిరుపతి సెంట్రల్ బస్టాండుకు ఎదురుగా ఉన్న శ్రీనివాసం కాంప్లెక్స్‌లో సైతం లేపాక్షి బ్రాంచ్‌లు నెలకొల్పారు. ఇక్కడ కొయ్యతో తయారు చేసిన కళాకండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. చేతితో తయారు చేసిన ఈ శిల్పాల్లో జీవకళ ఉట్టిపడడంతో వాటిని కొనుగోలుకు పర్యటకులు ఆసక్తి చూపుతున్నారు. వెంకటేశ్వరస్వామి ప్రతిమలు తయారు చేసి అమ్మడం వీరి ప్రత్యేకత. తిరుపతి, శ్రీకాళహస్తికి చెందిన బాలాజీ, సుబ్రమణ్య ఆచారి, ఉడ్ కార్వింగ్‌లో నైపుణ్యం కలిగిన వ్యక్తులు. వీరి ద్వారా అడుగు నుంచి 10 అడుగులు ఎత్తు వరకు ఉన్న బొమ్మలను తయారు చేయించి లేపాక్షిలో ఉంచి అమ్ముతున్నారు. టేకు, వేప, రోజ్, ఎర్రచందనంతో తయారు చేసిన ఈప్రతిమలు 2500 రూపాయల నుంచి 6లక్షల రూపాయల వరకు ధర పలుకుతుంటాయి. వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం, కాణిపాక వరసిద్ది వినాయకస్వామి, మహావిష్ణు, శ్రీకృష్ణుడు, సత్యభామ, రాధసమేత గోపాలుడు, నటరాజుస్వామి, శ్రీదేవి, భూదేవిలతో కూడిన శ్రీనివాసుడు. మహాశివుడు, నంది, గరుడపక్షి, నెమలి, ఏనుగులు, గుర్రాలు, కుందేళ్లు, జింకలు, పులి, సింహం వంటి జంతువుల ఆకృతులను తయారు చేసి విక్రయిస్తారు. ఇతరాత్ర దేవుళ్ల విగ్రహాలను సైతం డిమాండును బట్టి తయారు చేస్తారు. వినియోగదారుల అభిరుచులను బట్టికూడా వివిధ రకాల దేవతామూర్తుల కళాకండాలను తయారు చేస్తారు. కొనుగోలుదారుడు కోరితే వాటిని లేపాక్షి సిబ్బంది స్వయంగా వెళ్లిడెలివరీ ఇస్తారు. ఇక్కడ కొండడవల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, ఆర్టిఫిషియల్ జ్యువెలరీ, ఇత్తడి వస్తువులు, మెటల్ జ్యూవెలరీ, వివిధ చిత్రపటాలు విక్రయిస్తారు. వీటితో పాటు గద్వాల, సిద్ది పేట, పోచంపల్లి, వెంకటగిరి, ఉప్పాడ, మంగళగిరి, బెనారస్ చీరలు, కోటా, కంచి చీరలు, మధురై, నారాయణపేట, చీరాల, కలంకారీ, చెందనీ చీరలతో పాటు నిర్మల్ పెయింటింగ్, చేతి అల్లికలు, బ్లాక్‌మెటల్ అర్నమెంట్స్ కాస్టింగ్, డ్రస్ మెటీరియల్, కలంకారి వస్త్రాలు సైతం విక్రయాలకు ఉంచుతారు. ప్రత్యేకించి వీరి వద్ద ఎక్కడ లభించని పూజా సామాగ్రి వస్తువులు దొరుకుతాయి.

తిరుమలలోని లేపాక్షి ఎంపోరియంలో సుమారు 40 మంది విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం సామాన్య భక్తుల నుంచి సినీనటులు, రాజకీయ నేతలు, పారిశ్రామికవేత్తలతో లేపాక్షి దుకాణాలు కళకళలాడుతుంటాయి. చేనేత హస్త కళల ప్రదర్శన, అమ్మకాలు ఎక్కడక జరిగినా లేపాక్షి ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేస్తుంటారు. వీటికి స్థానికంగా కూడా మంచి డిమాండు ఉంటుంది. ఏవైనా శుభకార్యాల సమయంలో లేదా స్నేహితులకు బహుమతులు ఇవ్వాలనుకునే వారు వీరి వద్ద వస్తువులను కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాల్సి ఉంది. చేనేత కళాకారులను ప్రోత్సహించడం వల్ల మంచి మంచి కళాకండాలే కాకుండా స్వచ్ఛమైన సహసిద్ధమైన వస్తువుల వినియోగం సైతం పెరుగుతుంది. ప్రతి ఒకరు లేపాక్షిని సందర్శించాలి. వివరాలకు 0877 2277246 ఫోన్ నెంబరును సంప్రదించాలి.

చేనేత కళలను ఆదరించండి

చేనేత కళాకారులు స్వయంగా చేతితో తయారు చేసిన వస్తువులను వినియోగించి చేనేత కళలను ఆదరించి, కళాకారులను ప్రోత్సహించాలి. ప్రతికళాకారుడు తమ చేతితో చెక్కలకు, కొయ్యలకు ప్రాణంపోస్తారు. అపూర్వమైన శిల్పాలను చూసిన వెంటనే తీసుకోవాలనే ఆకర్షణీయంగా చేనేత కళాకారులు తమ ప్రతిభను చూపుతారు. 1982లో హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. తాము కూడా క్రాఫ్ట్ బనరాస్ ఎగ్జిబిషన్, మేళా, ప్రదర్శన, విక్రయాలను ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో క్రమతప్పకుండా ఏర్పాటు చేసి, వివిధ స్టాల్స్ ద్వారా పలు రాష్ట్రాలనుంచి చేనేత వృత్తికళాకారులు తయారు చేసి, తీసుకొచ్చిన వస్తువులను విక్రయిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లోనే హ్యాండీక్రాఫ్ట్‌కు మంచి డిమాండ్ ఉంది. చేనేత వస్తువులను ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలి.

-బిపి.వెంకటేశం, లేపాక్షి ఎంపోరియం మేనేజరు, తిరుమల

హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్‌కి సన్మానం

ప్రజాశక్తి-విజయపురం: మండలంలో ఐదేళ్ల హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసి బదిలీపై వెళ తున్న నరేష్‌ని సోమవారం హౌసింగ్ డీఈ, సిబ్బంది అభినందించి, సన్మానించారు. గత ఐదేళ్లలో నరేష్ చేసిన సేవ రానున్న సిబ్బందికి ఆదర్శంగా ఉంటుందని కొనయాడారు. విధి నిర్వాహణలో మంచి సేవలందించారన్నారు. అనంతరం దుశ్శాలువాలు, బహుమతితో సత్కరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మునిరత్నం ప్రమాణ స్వీకారం

బాధ్యతలు చేపడుతున్న మునిరత్నం

ప్రజాశక్తి-కుప్పం టౌన్: టీడీపీ కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిఎస్ మణిరత్నం సోమవారం విజయవాడలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చెక్కునత్తం మణి, శాంతారామ్, సత్యేంద్ర శేఖర్, డాక్టర్ వెంకటేష్, సంతోష్ తదితరులు నూతన ఉపాధ్యక్షులను అభినందించారు. అనంతరం ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

సంఘమిత్ర తొలగింపుపై నిరసన

ప్రజాశక్తి-గంగవరం: గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ బండమీద జరావరపల్లి సంఘమిత్ర శ్రీనివాసను తొలగించడంపై డ్వాక్రా గ్రూప్ మహిళలు వెలుగు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి అవకతవకలు చేయకుండా మహిళకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించే వారిని, అలాంటి శ్రీనివాసులను తొలగించడంలో ఆంతర్యమేమని అధికారం నిలదీశారు. ముఖ్యంగా ఒక సంఘమిత్రను తొలగించాలంటే మహిళా కార్యాలయంలో సమావేశం నిర్వహించి అతని తప్పు ఒప్పులను విచారించి అందరి సమక్షంలో అతనిని తొలగించాల్సి ఉంటుందన్నారు. అయితే ఎలాంటి సమావేశాలు ఎలాంటి సమాచారం లేకుండా ఏ తప్పు చేశారని తొలగిస్తారంటూ మహిళలు నిలదీశారు. సంబంధిత అధికారులు స్పందించి శ్రీనివాసన్ యథావిధిగా కొనసాగించాలని మహిళలు కోరారు.

సదుం ఎంపీడీవోగా హరిబాబు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-సదుం: మండల ఎంపీడీవోగా హరిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్‌గా వెంకట రమణమ్మ బాధ్యతలు చేపట్టారు.

ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో బాధ్యతలో గందరగోళం

- రెగ్యులర్ ఎంపీడీవో నియామకంలో జాప్యం

ప్రజాశక్తి-విజయపురం: విజయపురం ఎంపీడీవో చంద్రమౌళి బదిలీపై వెళ్లడంతో ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో బాధ్యతలో గందరగోళం నెలకొంది. గత నెల 22వ తేదీన విజయపురం ఎంపీడీవోగా చంద్రమౌళి విధుల్లో ఉన్న సమయంలోనే విజయపురం మండల పరిషత్ కార్యాలయ ఏవోకు జెడ్పీ అధికారులు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆపై ఆ ఉత్తర్వులను మార్పు చేస్తూ గత నెల 30వ తేదీన నగరి మండల పరిషత్ కార్యాలయ ఈవోపీఆర్డీకి బాధ్యతలు అప్పగిస్తూ, మళ్లీ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు బదిలీపై వెళ్లే ఎంపీడీవో చంద్రమౌళి నగరి ఈవోపీఆర్డీకి బాధ్యతలు అప్పగించి వెళ్లారు. అయితే ఆమె చిత్తూరులో మూడు రోజులు ట్రైనింగ్‌లో ఉండటంతో వెంటనే బాధ్యతలు స్వీకరించలేదు ఆలస్యమైంది. దీంతో ఆమెకు ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేశారు. కానీ కొత్తగా ఉత్తర్వులు విడుదల చేయకుండా 22న ఇచ్చిన ఆదేశాలతో ఇన్‌ఛార్జిగా కొనసాగించాలని జెడ్పీ అధికారులు ఏవోకు మౌఖిక ఆదేశాలు ఇచ్చేశారు. అయితే 30వ తేదీ జీవో ప్రకారం నగరి ఈవో పీఆర్డీ వచ్చి తనకు బాధ్యతలు అప్పగించాలని, లేకుండ తాను ఇన్‌ఛార్జిగా కొనసాగనని సోమవారం ఏవో రమణప్రసాద్ సిబ్బందికి తెల్చిచెప్పాడు. అయితే తనకు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేశారు కనుక తానెందుకు బాధ్యతలు అప్పగిస్తానని నగరి ఈవోపీఆర్డీ చెప్పడంతో ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో ఎవరన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో బదిలీపై వెళ్లే సచివాలయ సిబ్బందికి రిలీవింగ్ ఆర్డరు ఇచ్చేవారెవరూ లేక సందిగ్ధంలో పడ్డారు.

ఆరోగ్యమే మహా భాగ్యం



P. Vijaya Bhaskar
Senior Anaesthesia Technology, SVIMS, Certified Anaesthesia Paramedic, USA.

ప్రజాశక్తి-తిరుపతి సిటీ ప్రజల ఆరోగ్యమే ప్రధానమని, ఆదాయం ఆ తర్వాతేనని ప్రముఖ మందుల పంపిణీ సంస్థ నవ్యాస్ హీలింగ్ హ్యాండ్స్ హెల్త్ సర్వీసెస్ సంస్థ అధినేత, స్విమ్స్ సీనియర్ అనస్థీషియా టెక్నాలజీ పి.విజయభాస్కర్ తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఐసిఐసిఐ బ్యాంకు పక్క సందులో ఉన్న ఆ సంస్థ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరికి వర్తిస్తుందని చెప్పారు. విద్యార్థి కావచ్చు, చిన్న ఉద్యోగికావచ్చు, ఏ వృత్తిలో ఉననా సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకుకావాల్సింది మంచి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుండలా ఏ వృత్తిలోనూ రాణించేరని పేర్కొనఆనరు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తు తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలున్నా ఆలస్యం చేయకుండా దగ్గరిలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యమైన జీవనం గడపాని ఆకాంక్షించారు. గత 8 సంవత్సరాలుగా వైద్యుల సలహాలు, సూచనల మేరకు మా సంస్థ నుంచి ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలను సరఫరా చేస్తున్నామన్నారు. యుఎస్ఏలో పని చేసి, తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో పిజి పూర్తి చేసి, అక్కడ కొంత కాలం పని చేశానని, ఆ అనుభవంతో నవ్యాస్‌ను స్థాపించి, నాణ్యమైన పరికరాలను తక్కువ ధరలకు అందిస్తూ అందరి మన్ననలను పొందామన్నారు. మా సంస్థలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, బెత్‌స్కోపులు, బిపి మీటర్లు, వీల్‌చైర్లు, వాకర్లు, షుగర్ పరీక్ష యంత్రాలు, ల్యాబ్‌లకు అవసరమైన వివిధ రకాల పరికరాలు, ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను అందిస్తున్నామన్నారు. యుఎస్ఏలో ఎంఎస్‌సి సైకాలజీ చేసిన పి.శ్రీవిద్య పర్యవేక్షణలో నర్సింగ్ సేవలను సైతం రోగులు వారి ఇళ్ల వద్దనే అందించే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. దీన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 850020615 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

చిన్నబ్బకు నివాళి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని తయ్యూరు గ్రామ పంచాయతీ సామాజిక సంఘ సంస్కర్త, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వైసీపీ సీనియర్ నాయకులు చిన్నబ్బా అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి సంఘ సంస్కర్తలు, దళిత సంఘ నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలులతో కలిసి చిన్నబ్బ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పెన్షనర్లకు కమ్యూనికేషన్ కాలాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్ర పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో రత్నారెడ్డి అధ్యక్షతన సోమవారం పలమనేరులో సమావేశం జరిగినది. రత్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పెన్షనర్స్ సభ్యులకు కమ్యూనికేషన్ కాలాన్ని 12సంవత్సరాలు తగ్గించాలని 12వ పిఆర్సీ వర్తింపచేయాలని సీఎంకి వినతి పత్రం జిల్లా శాఖ తరఫున ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రాట్యువిటీ గత పిఆర్సీ బకాయిలు 70సంవత్సరాల నిండిన వారికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ హాస్పిటల్లో క్యాష్ లెస్ చికిత్సలు అనుమతించాలని, ఎస్బిఐలో జీతం పొందే వారికి అర్హత ఉన్నవారికి సిల్వర్ గోల్డ్ డైమండ్ ప్లాటినం కార్డుల గురించి వివరించారు.

లక్షన్నర పుస్తకాల పంపిణీ పూర్తి

తులసినాథం నాయుడు దంపతులకు పలువురి ప్రశంస

ప్రజాశక్తి-గంగవరం: మండలంలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న పి.తులసినాథం నాయుడు దంపతులు 2012వ సంవత్సరం, తెలుగు భాషా రక్షనారే ధ్యేయంగా పలమనేరులో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నేటి వరకు నిర్విరామంగా వేలాది భాషా, సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలువురి మన్ననలు అందుకుంటున్నారు. ముఖ్యంగా పిల్లలకు వివిధ రకాల భాషా పోటీలు నిర్వహిస్తూ వేలాది మంది పిల్లలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, పుస్తక బహుమతులు అందిస్తున్నారు. పిల్లలు పద్యాలు నేర్చుకుంటే విలువలు అలవడుతీయని కావించి 105 పద్యాలు సేకరించి, భావాలు రాసి జేబులో ఉంచుకొని చదువుకునేలాగా చిన్న పుస్తకంగా ముద్రించి పిల్లలకు ఉచితంగా అందించారు. వంద పద్యాలు పిల్లలు సులభంగా నేర్చుకోవడం చూసి దశలవారీగా ఒక లక్షా 10వేల నీతిపద్యాలు పుస్తకాలను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేశారు. వీటితో బాటు నీతికథలు బాల్యాన్ని తీర్చిదిద్దుతీయని భావించి అక్బర్ బీర్బల్ కథలు, తెనాలి రామకృష్ణుడు కథలు, పంచతంత్ర 340లు, హరికిషన్ కథలు, బొమ్మల భారతం, బొమ్మల రామాయణం, బొమ్మల భాగవతం, నాయకుల జీవిత చరిత్రలు, శాతిజ్ఞలు, నసీరుద్దీన్ కథలు, బాలభారతం, తెలుగువెలుగు, సినబ్బ కాసలు, నీతికథలు లాంటి పుస్తకాలు 30వేల పుస్తకాలు విద్యార్థులకు వివిధ సందర్యాలలో పంచిపెట్టారు. తెలుగువారి విజ్ఞాన సర్వస్వంగా అందించే పెద్దబాలశిక్ష పుస్తకాలను మాత్రం 5వేలు పంచిపెట్టారు. అలా అలాగే పాఠశాలల్లో ప్రార్థనలో చెప్పడానికి సూక్తులు, సామెతలు, పద్యాలలో 'జనదేహాలు' పేరిట 2వేల పుస్తకాలు ముద్రించి పాఠశాలలకు పంచిపెట్టారు. వీటితో పాటు తులసాకులు, తులసిపువ్వాలు, తులసిరసాలు, తెలుగు తీరు లాంటి పుస్తకాలు 5వేల పుస్తకాలు అందించారు. మొత్తంగా లక్ష్మా యాభై వేలకు పైగా పుస్తకాలు పంచిపెట్టి రాతుస్మాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. మరో యాభై వేల పుస్తకాలను ముద్రిలాం పంచిపెట్టడానికి కృషి చేస్తున్నారు. వీటన్నింటికీ కేంద్ర బిందువు 'కళామందిరం'. తన సొంత నిధులతో కళామందిరాన్ని నిర్మించుకొని భాషా సేవ కొనసాగిస్తుండడం పట్ల పలువురు వారిని ప్రశంసిస్తున్నారు. చాలా మంది ప్రముఖులు కళామందిరానికి విచ్చేసి వీరు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. తనకు వచ్చే జీతం మొత్తాన్ని భాషా, సాహిత్య కార్యక్రమాలకు, పుస్తకాలకు వెచ్చిస్తున్న తులసీనాథం నాయుడుకు పలు సంస్థలు పురస్కారాలు, బిరుదులు అందించి వాటి విష్టతను చాటుకున్నాయి.

దొంగలు బాబోయ్

- సదుంలో పలు ఇళ్లలో చోరీ
- బెంబేలెత్తిపోతున్న స్థానికులు

ప్రజాశక్తి-సదుం: సదుంలో స్థానిక పాత కరెంటు ఆఫీస్, వీఆర్ఆర్ కాలనీ ఏరియాలో గత ఆదివారం రాత్రి తాళలు వేసి ఉన్న ఇండ్లల్లో దొంగలు చొరబడి బంగారు నగలు, నగదు, వెండి పూజా సామాన్లు దోచుకెళ్లారు. సదుం గ్రామ పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికులు చిరంజీవి, రెడ్డప్ప గత శనివారం రాత్రి ఇండ్లకు తాళాలు వేసి బంధువులకు వెళ్లారు. ఆదివారం రాత్రి దొంగలు చిరంజీవి, రెడ్డప్ప ఇండ్లలో దొంగతనం చేసి, బంగారు నగలు, వెండి కాళ్ల పట్టీలు, కొంత నగదు దోచుకెళ్లినట్లు బాధుతుల తెలిపారు. ఇదే రాత్రి భాస్కరరావు అనే అర్చకుడు ఇంట్లోకి చొరబడి రెండు లక్షల నగదు, బంగారు నగలు, వెండి పూజ సామాన్లు, దేవతల బొమ్మలు, సుమారుగా రూ.10లక్షల విలువైన వస్తువులు దొంగలించినట్లు భాస్కరరావు సోమవారం సదుం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సదుం ఎస్సై షేక్ షా వల్లి చేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తాళం వేసిన ఇళ్లలోకి దొంగలు చొరబడి దోచుకెళ్లుతున్న ఘటనలో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

డాక్టర్ అవినేని కిషోర్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-కుప్పం టౌన్: ద్రావిడ విశ్వవిద్యాలయం లైబ్రరీలో పనిచేస్తున్న డాక్టర్ అవినేని కిషోర్‌ను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య దొరస్వామి, కులసచివులు ఆచార్య కిరణ్ కుమార్‌లు ఘనంగా సన్మానించి, అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లైబ్రరియన్‌గా ఆయన అందించిన సేవలను గుర్తించిన తమిళనాడు చెన్నైకు చెందిన శాలిస్ వారు శాలిస్-ఎడుసిస్ నేషనల్ డైనమిక్ లైబ్రెరియన్ అవార్డును ప్రదానం చేయడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

లైబ్రేరియన్‌ను సన్మానిస్తున్న అధికారులు

జనసంద్రంగా మారిన సుబ్రమణ్యస్వామి ఆలయం

- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

ప్రజాశక్తి-రామకుప్పం: శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. సోమవారోత్సవాల సందర్భంగా భద్రపద మాసంలో వినాయక చవితి మొదలు ప్రతి ఏటా ఐదు సోమ వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. ఐదవ సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తజనం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ పద్మావతి, వెంకటేశ్వర స్వామి, శనీశ్వర స్వామి, వినాయక స్వామి ఆలయాల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తాదులు తరలివచ్చి విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో భద్రత నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన వసతి ఏర్పాటు చేశారు.

ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయండి

- ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని మొగిలి శివాలయంలో పత్రిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగిలి శివాలయం పురాతనమైన ఆలయమని దీనిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారుచేసి, అటు పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని, దీనికోసం నూతన పద్ధతుల్లో ప్రణాళికలు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, ఆలయ ఈవో మునిరాజులు, సీఐ శ్రీనివాసులు, అర్చకులు రెడ్డెప్ప, గురుకుల్ విశ్వనాథ్, గరుకుల్ నాయకులు కమల్నాథరెడ్డి, జనార్ధన్ గౌడ్, ధరణి తదితరులు పాల్గొన్నారు.

పగలే వెన్నెల

- రాత్రింబవళ్లు వెలుగుతున్న వీధి దీపాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: కరెంటు ఆదా చేయాలని ప్రభుత్వాలు చెబుతున్నా పంచాయతీలు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎస్ఆర్ పురం మండలంలో 23 పంచాయితీలు కాను 13 సచివాలయాలు ఉన్నాయి. విద్యుత్ లైట్లు సకాలంలో ఆర్పకపోవడంతో పంచాయతీలకు విద్యుత్ బిల్లులు అదనపు భారంగా మారుతున్నాయి. మండలంలోని ఏఎం పురం గ్రామపంచాయతీ సప్పారు గ్రామంలో, అలానే పలు పంచాయతీలలో రాత్రిపూట ఆన్ చేసిన విద్యుత్తు లైట్ల ఉదయం పూట ఆఫ్ చెయ్యకపోవడంతో విద్యుత్ బిల్లుల భారం పంచాయతీలకు పెను భారంగా మారింది. అసలే పంచాయతీలకు నిధులు అంతంత మాత్రమే. పంచాయతీలలో పంచాయతీకి సంబంధించిన ఖర్చులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ లైట్లు సకాలంలో పగటిపూట ఆపకపోవడంతో విద్యుత్ ఆ పంచాయతీలకు పెనుబారంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా పంచాయితీ వారు సకాలంలో వీధి లైట్లను ఆఫ్ చేసి బిల్లుల భారాన్ని తగ్గించాలని పలువురు వాపోతున్నారు.



మహా చండి అవతారంలో బోయకొండ గంగమ్మ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని బొమ్మయపల్లి పంచాయతీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ మహా చండి అవతారంలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణా దేవిగా అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. దేవి నవరాత్రులలో ఉత్సవాల్లో దేవి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

మంజునాథ్‌కు పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డ్

- గురుబ్రహ్మ పురస్కారం అందజేత

ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పంకు చెందిన మంజునాథ్ పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, కళాశాల టీచర్లకు అందజేసే 2024 ఉత్తమ ఉపాధ్యాయ పాన్ ఇండియా ఐకానిక్ అవార్డుకు ఎన్నిక కావడం జరిగింది. సెప్టెంబర్8న ఆదివారం గుంటూరులో జరిగిన ఇండియా లెవెల్‌లో జరిగే పాన్ ఇండియా అవార్డుకు వేల మంది ఉపాధ్యాయులు అవార్డుకు అప్లై చేయగా అందులో భారతదేశంలో ఎన్నికైన 1200మంది ఉపాధ్యాయులు మాత్రమే పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు ఎన్నిక కావడం జరిగిందని అందులో ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, రామకుప్పం గ్రామానికి చెందిన బల్దార్ రామప్ప, సరోజమ్మ దంపతుల కుమారుడు గణిత ఉపాధ్యాయుడు మంజనాథ్‌కు ప్రైవేటు ఉపాధ్యాయ పాన్ ఇండియా ఐకాన్ అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024 గుంటూరులోని కెన్నెడీ నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో అవార్డ్ ఇవ్వడం జరిగింది. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు గోదావరి టాలెంట్ టెస్ట్, ఎడ్యుకేషన్ స్పెషల్, రాజమండ్రి రౌండప్ సంయుక్తంగా అందచేసే గురుబ్రహ్మ అవార్డుకు వివిధ రాష్ట్రాల నుంచి కొన్ని వేల మంది ఉపాధ్యాయులు అప్లై చేసుకోగా 125మంది ఉత్తమ ఉపాధ్యాయులను సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. రాజమండ్రి ఆనంద్ రీజెన్సీ హోటల్‌లో అక్టోబరు5న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. అందులో మంజునాథ్‌ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా డిఈఓ, ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి తనకాల నాగేశ్వర రావు, మొదలైన ప్రముఖులు, అధికారులు, విద్యావంతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'బిగ్ సి' మొబైల్స్ దసరా ధమాకా సేల్స్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

గత 21 సంవత్సారాలుగా మొబైల్ రంగంలో ఆంధ్రా తెలంగాణాలో నెంబర్ 1 స్థానంలో దూసుకెళ్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్న బిగ్ సి మొబైల్స్ లో దసరా, దీపావళి సందర్భంగా ధమాకా సేల్స్ నిర్వహిస్తున్నట్లు ఏరియా సేల్స్ మేనేజర్ పసుపులేటి సురేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొబైల్ కొనుగోలుదారులకు ఎక్కడా లభించని, ఎవ్వరు ఇవ్వలేని రీతిలో అద్భుతమైన ఆఫర్లను అందివ్వడమే కాకుండా, లక్కీ డ్రా ద్వారా పది లక్షల రూపాయలను , కొత్త కార్లను , రాయల్ ఎంఫీల్డ్ బైక్ లను గెలుచుకునే అవకాశం ఈ దసరా ధమాకా లో ఉండన్నారు.. ఈ సందర్భంగా ఒప్పో జోనల్ మేనేజర్ రాఘవా మాట్లాడుతూ ఒప్పో మొబైల్స్ వినియోగదారులకు బిగ్ సి నందు పది లక్షలు గెలుచుకునే అవకాశం ఉందని, అంతేకాకుండా ప్రతి ఒప్పో మొబైల్ కొనుగోలుపై తప్పకుండా పండుగ ఆఫర్లను పొందే అవకాశం ఉందని, తప్పకుండా ప్రతి ఒక్కరు బిగ్ సి పండుగ ఆఫర్లను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

శ్రీరామ్ ఫైనాన్స్ 'టూ-వీలర్ లోన్' వోచర్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ, ఈ పండుగ సీజన్‌లో తమ కలల ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్‌ల కోసం వినూత్నమైన మొట్టమొదటిసారిగా ద్విచక్ర వాహన రుణ పరిష్కారమైన "టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్"ను ఆవిష్కరిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వైఎస్ మిస్టర్ చక్రవర్తి తెలిపారు. టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ని పరిచయం చేస్తున్నందుకు తాము గర్విస్తున్నామని, ఇది వినియోగదారులందరికీ వారి ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి గొప్ప ప్రయోజనాన్ని అందిస్తుందన్నారు.